ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74903
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

Regd. A-349.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

110639

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-50
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥15	4-00
100 అం॥12 వెలలు		8-00
కంపెనీలు కొండరు కోరు .		
పోటీలు		6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		4-00

సంపుటి:3 సంచిక 248 * సికిందరాబాద్ 12-6-1963 బుధవారం * 6 పేజీలు: 7 నయా పైసలు

దేశ మంతటికీ ఒకే విధమైన నీరా అమ్మకం నిబంధనలు

మద్యనిషేధాన్ని విస్తరించాలన్న విధానానికి అనుగుణంగా రూపొందించే యోచన

నవంబర్ ఆఖరుకు నిపుణుల కమిటీ నివేదిక సమర్పణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 11

క్రమేణా దేశమంతటికీ మద్యనిషేధాన్ని విస్తరించాలనే కేంద్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా నీరా ఉత్పత్తి అమ్మకం విషయమై అన్ని ప్రాంతాలకు వర్తించే ఒకే రకపు నిబంధనలను రూపొందించాలని నిర్ణయం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వాలకు జారీ చేసే నిమిత్తం దేశమంతటికీ వర్తించే నిబంధనలను రూపొందించేందుకై శ్రీ కె. అరుణాచలం అధ్యక్షతన 8 మంది సభ్యుల కమిటీని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంఘం నియమించింది.

రాష్ట్ర మద్యనిషేధం మంత్రి శ్రీ యమ్. ఆర్. అప్పారావు, శ్రీ నాగప్పశెట్టి (మైసూర్), శ్రీ జగ్ లాల్ చౌధురీ, (బీహార్), శ్రీ మనూభాయ్ పటేల్ (గుజరాత్), శ్రీ ఆర్. కె పాటిల్ శ్రీ బి. సుబ్రహ్మణ్యం, శ్రీ గజానిక్ నాయక్ ఈ కమిటీలో సభ్యులు.

ఈ కమిటీ ప్రస్తుతం దేశమంతటా పర్యటన జరుపుతూ, వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న పద్ధతులను పరిశీలిస్తున్నదని శ్రీ యమ్. ఆర్. అప్పారావు నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

ఈ కమిటీ సమావేశం ఆగస్టు 22, 23 తేదీలలో కలకత్తాలో జరుగనున్నది. జనవరి సమావేశం వచ్చే నవంబర్‌లో బెంగుళూర్‌లో జరుగుతుంది. బెంగుళూర్ సమావేశంలో నివేదికకు తుది మెరుగులు దిద్దడం జరుగుతుంది.

నీరా గీయడం అమ్మకం విషయంలో వివిధ రాష్ట్రాలలో వేర్వేరు నిబంధనలు అమలులో ఉన్నాయని శ్రీఅప్పారావు వివరించారు. నీరా గీతకై ప్రత్యేకించిన కాటి, ఈత చెట్లపై కొన్ని రాష్ట్రాలలో ఎక్సైజ్ సుంకం లేదని, మరికొన్ని రాష్ట్రాలలో అది అమలులో ఉన్నదనీ నీరా గీతకై చెట్లను కొలుకివ్వడం విషయంలో కూడా వేర్వేరు విధానాలు అమలులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలలో వేరుగా ప్రభుత్వమే ఈ పనిని నిర్వర్తిస్తుండగా మరికొన్ని రాష్ట్రాలలో గీత పారిశ్రామికుల సహకార సంఘాలకు అప్పగించడం జరిగిందనీ ఆంధ్రప్రదేశ్‌లో నీరా సహకార సంఘాలను వేలం పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన వివరించారు.

ఈ కమిటీ సభ్యులు ఒక్కొక్కరు రెండేసి రాష్ట్రాలవంతున పర్యటనజరిపి నివేదికలను సమర్పించారనీ, ఈ నివేదికలపై నిన్న హైదరాబాద్‌లో కమిటీ సమావేశమై చర్చించినట్టు ఆయన పేర్కొన్నారు.

ఈ కమిటీ సూచనలు సిఫారుసులవంటివని రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఆమోదించి అమలు జరపగలవని ఆశిస్తున్నాననీ మంత్రి అన్నారు.

శ్రీ చవాన్ ఆరోగ్యం మెరుగుపడిన వారంరోజులువిశ్రాంతి అవసరమని డాక్టర్ సలహా

బొంబాయి, జూన్ 11 (పి.టి.ఐ)

గత ఆదివారంనాడు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు కలిగిన అస్వస్థత కారణం గుండెపోటు కాదని వేదాయన నాసిక్‌లో పరీక్షించిన నలుగురు సుప్రసిద్ధ డాక్టర్లు ప్రకటించారు.

ఉదరకోశంలో బాధ, అధికశ్రమవల్ల కలిగిన బడలిక ఆయన అస్వస్థతకు కారణమని డాక్టర్లు ప్రకటన తెలుపుతున్నది.

నాసిక్ నుండి డాక్టర్లు తిరిగి బొంబాయికి వచ్చినమీదట రక్షణమంత్రి కార్యదర్శి ఈ ప్రకటన చేసారు.

శ్రీ చవాన్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందనీ, ఆయన మరో వారంపాటు విశ్రాంతి గైకొనడం మంచిదని డాక్టర్లు సలహాలిచ్చినట్టు ఈ ప్రకటనవివరిస్తున్నది.

గ్రీస్ ప్రధాని రాజీనామా

ఏథెన్స్, జూన్, 11 (రాయిటర్)

గ్రీస్ ప్రధాని కాన్‌స్టాంటిన్ కారామాన్‌లిస్ నేటి రాత్రి రాజీనామా చేసారు.

ఆ వర్ధర్మ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి పార్లమెంటు ఎన్నికలను వెంటనే జరిపించవలసిందిగా గ్రీక్ రాజుపాల్‌కు ప్రధాని ప్రతిపాదించారు.

వచ్చేనెలలో గ్రీక్ రాజదంపతులు లండన్‌కు వెళ్ళడమా, మానడమా అనే సమస్యపై రాజుకు ప్రధానికి ఏర్పడిన అభిప్రాయ భేదాల కారణంగా కారామాన్‌లిస్ ఆయన మంత్రివర్గ సభ్యులు రాజీనామా చేసారు.

సరిహద్దులలో ఐదు లక్షల చైనీస్ సేన కేంద్రీకరణ

తైపె, జూన్ 11 (ఎ. పి.)

ఇండియా సరిహద్దులలో ఐదులక్షల మంది సైనికులను కమ్యూనిస్టు చైనా కేంద్రీకరిస్తున్నట్టు కొమింటాంగ్ చైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

భారత సరిహద్దుల పొడుగునా 480 వేల మంది సైనికుల కమ్యూనిస్టు చైనా సమీకరించినట్టు అధికారవర్గాలవారు తెలిపారని ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

సిక్కిమ్ సరిహద్దులలో 60 వేల మందిని, భూటాన్ సరిహద్దులలో 20వేల మంది సైనికులనూ చైనా సమీకరించినట్టు ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

కేంద్ర మంత్రివర్గ సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ జూన్ 11 (యు ఎన్. ఐ)

చైనీస్ దురాక్రమణ ప్రతిఘటన విషయం దీర్ఘ కాలిక స్వల్ప కాలిక సైనిక సహాయంలోనూ అమెరికా బ్రిటన్‌లతో రక్షణ ఆర్థిక సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి జరిపిన చర్చల ఫలితంపై కేంద్ర మంత్రి వర్గం నేడు జరిగిన సమావేశంలో చర్చించినట్టు తెలుస్తున్నది.

తన విదేశ పర్యటనపై శ్రీ కృష్ణమాచారి నివేదికను సమర్పించినట్టు తెలుస్తున్నవి.

మంత్రి వర్గ సమావేశానంతర అత్యవసర పరిస్థితి వ్యవహారాల ఉప సంఘ సమావేశం జరిగింది.

అత్యవసర పరిస్థితి వ్యవహారాల ఉప సంఘంకూడా పశ్చిమరాజ్యాల సైనిక సహాయావకాశాలపై సమగ్రంగా చర్చించినట్టు తెలుస్తున్నది.

సిక్కిమ్ సరిహద్దులో చైనీస్ సైనిక సంచలనం ఇండియా, టిబెట్ సరిహద్దులో భారీఎత్తున పెకింగ్ బలాల సమీకరణగురించి కూడా మంత్రివర్గ సమావేశం చర్చించి.

ఇండియా టిబెట్ సరిహద్దులో చైనా లక్షల మంది సైనికులను సమీకరించినట్టు విశ్వసనీయమైన వార్తలు వస్తున్నవి.

60వేల మంది సుశిక్షితులైన సైనికులను సిక్కిం సరిహద్దులోను మరి 40 వేల మందిని భూటాన్ సరిహద్దులోను చైనా కేంద్రీకరించింది.

గత వారం నేపాల్‌లో పర్యటన జరిపి వచ్చిన ప్రధాన సేనాని జనరల్ జె.ఎన్.చౌధురీఅభిప్రాయాలను కూడా మంత్రి వర్గ ఉప సంఘం చర్చించినట్టు తెలుస్తున్నది.

కామన్‌వెల్త్ పార్లమెంటరీ యూనియన్

53 వ వార్షిక సమావేశం

లండన్, జూన్ 11 (రాయిటర్)

శ్రీ మాక్మిలన్ బ్రిటిష్ ప్రధాని లండన్‌లో సోమవారంనాడు కామన్‌వెల్త్ పార్లమెంటరీ యూనియన్ 55 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ సమావేశంలో లార్డుమాహ్రాస్ ఆయన ఆరోగ్యం అనుకూలిస్తే పత్రికా స్వాతంత్ర్యం గురించి ఉపన్యసిస్తారు.

ప్రధాని నెహ్రూకు సిరిమావో లేఖ

న్యూఢిల్లీ, జూన్ 11 (పి. టి. ఐ)

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో భండారానాయకే వ్రాసిన లేఖను న్యూఢిల్లీలోని సింహళ శాశ్వతాలిక హైకమిషనర్ శ్రీ ఐ. వి. ఘోన్సేకా నేడు ప్రధాని నెహ్రూకు అందజేసినట్టు తెలుస్తున్నది.

శ్రీ ఘోన్సేకా నేడు ప్రధానితో సమావేశమయినారు.

ఈ లేఖలోని విషయాలు తెలియనప్పటికి సింహళంలోని భారతీయుల సమస్యకు సంబంధించి ఉంటుందని తెలుస్తున్నది.

నేడే రాష్ట్రపతి లండన్ చేరిక

లండన్, జూన్ 11 (పి.టి.ఐ.)

బ్రిటన్‌లో 12రోజుల అధికార పర్యటనపై రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ రేపు ఇక్కడకు వస్తున్నారు. భారత రాష్ట్రపతి బ్రిటన్ సందర్శించడం ఇదే తొలిసారి.

రాష్ట్రపతి పర్యటనను, విదేశరాజ్యాధినేత పర్యటనవలె కాకుండా "కుటుంబ వ్యవహారంగా" పరిగణించడం జరుగుతుందని కామన్వెల్తు వ్యవహారాల కార్యాలయం ప్రతినిధి అన్నారు.

ఈ కారణంగా ప్రధాని మంత్రి లేదా విదేశాంగమంత్రి కంటె కామన్వెల్తు వ్యవహారాల మంత్రి డంకన్ శాండ్స్ ప్రముఖపాత్ర నిర్వహిస్తారు.

రాష్ట్రపతి పర్యటనకు బకింగ్‌హామ్ ప్యాలెస్ కామన్వెల్తు వ్యవహారాల

(మిగతా 6వ పేజీలో)

అమెరికా ప్రెసిడెంట్ అధికార నివాసమైన వైట్ హౌస్‌లో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ కెన్నడితో ముచ్చటిస్తున్న దృశ్యం

ఈ నెల 7వ తేదీన రాష్ట్రపతి యమ్.జి.యమ్. స్టూడియోలో "ధిప్రైజ్" అనే చిత్రం సెట్స్‌ను సందర్శించినప్పటి దృశ్యం. చిత్రంలో ఎడ్వర్డు రాబిన్సన్, నటి ఎల్కాసామర్ నటుడు పాల్ న్యూమన్‌లతో ముచ్చటిస్తున్న రాష్ట్రపతిని చూడవచ్చు

నాటో అణ్వస్త్ర బలం సమస్యపై ప్రెసిడెంటు వ్యవహార ప్రభావం

వాషింగ్టన్, జూను 11 (ఎ.పి.)

నాటో అణ్వస్త్రాలపై సంయుక్తాధిపత్యం సమస్యను నిర్ణయించడంలో అమెరికా అధికార వర్గాలవారు బ్రిటన్ యుద్ధతంత్రశాఖ మంత్రి ప్రెసిడెంటు ప్రణయోదంతం పరిణామాలను అధ్యయనానికి తిరోగమిస్తున్నారు.

మరి కొంత కాలం తరువాతకంటే ప్రస్తుత సమయంలోనే ప్రెసిడెంటు రహస్య ప్రణయకలాపం బయటపడటం మంచిదని నాటో సమష్టి అణ్వస్త్ర బలాన్ని సమర్థిస్తున్న అమెరికన్ అధికార వర్గాలవారు భావిస్తున్నారు. సమష్టి అణ్వస్త్ర బలగం సమస్య అమెరికన్ పార్లమెంటులో చర్చకు వొచ్చేసరికి ప్రెసిడెంటు వ్యవహారం వల్ల చెలరేగిన దుమారం సద్దుమణిగి అందరూ మరచిపోగలరని వారి ఆశాభావం.

దేశభద్రతపై ప్రెసిడెంటు ప్రణయం ప్రభావంపై మాక్మిలన్ ఉత్తర్వుప్రకారం జరిగే దర్యాప్తు ఫలితాలపై ఈ సమస్య చాలావరకు ఆధారపడిఉంటుందని అధి

(మిగతా 4వ పేజీలో)

సైనిక రహస్యాలు వెల్లడి కాలేదని దర్యాప్తులో నిర్ధారణ

లండన్ జూన్ 11 (ప. వి.)

ఒకస్త్రీతో రహస్య సంబంధాలు కలిగి ఉన్నకారణంగా అపఖ్యాతిపాలైన బ్రిటన్ యుద్ధ తంత్రవ్యవహారాల మంత్రి జాన్ ప్రెసిడెంటు సైనిక రహస్యాలను రష్యనులకు అందజేయలేదని బ్రిటన్‌లోని ఒక ప్రధాన న్యాయ మూర్తి జరిపిన రహస్య విచారణలో తెలివట్టు నిన్న రాత్రి అధికార ప్రకటన తెలియజేసింది.

ప్రధాని మాక్మిలన్ ఉత్తరువును పురస్కరించుకొని బ్రిటన్ న్యాయ వ్యవస్థ ప్రధానాధికారి లార్డు డిల్ హార్న్ ఈరహస్య దర్యాప్తు జరిపారు

ఇండియాకుఆయుధసహాయంపై డీన్ రస్క్ సమర్థన

వాషింగ్టన్, జూన్ 11 (రాయిటర్)

ఆయుధ సహాయం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ప్రయోగించ బడుతుందనే అనుమానాలను ఒక వైపు తొలగిస్తూ భారత దేశం సైనిక శక్తిని పటిష్ఠ పరచే సమస్య గురించి అమెరికా విశేషంగా కృషి సలుపుతున్నదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నేడు చెప్పారు.

శ్రీ రస్క్ సెనేట్ విదేశ వ్యవహారాల ఉప సంఘం ఎదుట నూట్లాడుతూ ఇండియాకు అమెరికా చేసే ఆయుధ సహాయం ప్రతి పరిణామాలకు దారితీయ గలదనీ ఈ సహాయం వల్ల తటస్థ దేశమైన ఇండియాకు సహాయం చేసి, నిజమైన మిత్రరాజ్యం పాకిస్తాన్ మైత్రిని పోగొట్టుకోవడమే కాగలదనీ కొన్ని వర్గాలవారు అనుమానపడుతున్నారని అన్నారు. వాస్తవ సమస్యల ద్వారా అనుమానాలుఉత్పన్నమౌతున్నవనీ, ఈ సమస్యల గురించి ప్రభుత్వం ఎక్కువ కాలం వినియోగించి, కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

"భారత" ఉపఖండం భారత విడదీడానికి మన మిత్రరాజ్యమైన పాకిస్తాన్‌ను గౌరవిస్తాం. అదే పద్ధతిలో మన సంబంధాలు కొనసాగగలవనీ, అభివృద్ధి చెందగలవని మన విశ్వాసం ఇండియా తటస్థ రాజ్యమని ఇప్పటికీ తాను చెబుకుంటున్నది కమ్యూనిస్టు చైనా ప్రమాదం ప్రతిఘటనకు స్థిర సంకల్పం ప్రదర్శిస్తున్నది" అని శ్రీ రస్క్ చెప్పారు.

ఇండియా, పాకిస్తాన్ రెండు దేశాలకు భద్రత చేకూరి, ప్రజాస్వామ్య పద్ధతులలో ఆర్థిక, సాంఘికాభివృద్ధికి కృషి కొనసాగించడం అమెరికాకు, యావత్తు స్వేచ్ఛా ప్రపంచానికి అత్యంత ప్రాధాన్యం కలిగిన విషయమని అన్నారు. ఈ రెండు దేశాలలో ఏదో ఒక దేశానికి బయటవారివల్ల కలిగే ప్రమాదంనుండి భద్రతఉండడమేకాక, ఈ రెండు దేశాలు తమ మధ్య శాంతి, స్నేహాలతో జీవించడం అవసరమని తాము భావిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఇండియా—పాకిస్తాన్ మధ్య స్నేహ సంబంధాలు ఉండడం అమెరికా ప్రయోజనాల దృష్ట్యా కూడా అవసరమని ఆయన చెప్పారు. ఈ దృష్టితోనే, కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఐక్యరాజ్య సమితి సల్పిన వివిధ యత్నాలను అమెరికా బలపరచిందని అన్నారు.

చైనా దురాక్రమణను ఎదుర్కోనే నిమిత్తం గతవర్షాకాలంలో ఇండియాకు

(మిగతా 6వ పేజీలో)

మధ్దాసు అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం

ఉత్తమ పాళెయం, జూన్ 11 (పి. టి. ఐ.)

మధురై జిల్లా బోడి నాయకనూరు నియోజకవర్గంనుండి మద్రాస్ అసెంబ్లీకి జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎ. టి. ఎ. పి. సుందరవేలు గెలుపొందారు.

శ్రీ సుందరవేలు తన సమీప ప్రత్యర్థి శ్రీ ముత్తయ్య (ఇండి)పై 9,784 వోట్ల మెజారిటీతో గెలిచారు.

కొలంబో ప్రతిపాదనలపట్ల చైనీస్ తృణీకారవైఖరిపై యిటో, సుకర్నో సంభాషణలు

బెల్‌గ్రేడ్, జూన్ 11 (పి.టి.ఐ)

భారత చైనా సంఘర్షణపైన కొలంబో ప్రతిపాదనలను చైనా యథాతథంగా ఆమోదించని దృష్ట్యా గైకొనవలసిన తదుపరి చర్యపైన టిటో సుకర్నోలు చర్చించే "అవకాశాలు" బాగా ఉన్నాయని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

ఇండోనీషియా అధ్యక్షుడు డాక్టరు సుకర్నో నిన్న ఇక్కడకు వచ్చారు.

మూడురోజుల పర్యటన ముగింపు సందర్భంలో ఉభయులకు ప్రత్యేక ఆసక్తికల అంతర్జాతీయ సమస్యలపై పరస్పరం అభిప్రాయాలు ప్రకటించుకోవచ్చని పరిశీలకులు విశ్వాసిస్తున్నారు. "విశ్రాంతి"పై ఆయన ఇక్కడకు వచ్చారని అధికారులు అన్నారు.

ప్రపంచంలో మరో కూటమిగా తటస్థ రాజ్యాలపై అధికమవుతున్న చైనా విమర్శలపైన, సైద్ధాంతిక విభేదాలపై చైనా, రష్యాల మధ్య జరగనున్న చర్చలపైన వారు తమ అభిప్రాయాలు పరస్పరం తెలియ పరచుకోగలరని, భారత, చైనా సంఘర్షణ కూడా చర్చకు రావచ్చని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

కొలంబో మహాసభ రాజ్యాలలో ఇండోనీషియా ఒకటి. ఈమహాసభలో యుగోస్లావియాపాల్గొనినప్పటికికొలంబో ప్రతిపాదనల గురించి ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ ఉన్నది.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌గతనెలలో బెల్‌గ్రేడ్‌సందర్శన అనంతరం సుకర్నో, టిటోల సమావేశం ఇప్పుడు జరుగుతున్నందనడానికి అధిక ప్రాముఖ్యము ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు. ఐక్య అరబ్ రిపబ్లిక్ కొలంబో మహాసభ సభ్యదేశము.

నాసర్—టిటోల చర్చలపై వెలువడిన అధికార ప్రకటనలో కొన్ని అంశాలను మాత్రము పేర్కొన్నప్పటికీ, భారత, చైనా సరిహద్దు వివాదంపై వారు చర్చించి ఉంటారని దౌత్య పరిశీలకులు విశ్వసించారు.

సుకర్నో యూగోస్లావియా సందర్శించనున్న తరుణంలో టిటో రివిజనిజంపైన తటస్థ విదేశాంగ విధానంపైన ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ అధినేత ఐడిట్ సమర్థకు ప్రాముఖ్యం

(మిగతా 6వ పేజీలో)

కెన్నెడీ ఉత్తర్వును ధిక్కరించి అలబామా యూనివర్సిటీ సింహద్వారంలో గవర్నర్ వాలెస్ బైఠాయింపు

టాస్కలూసా, జూన్ 11 (ఎ. పి)

అలబామా యూనివర్సిటీలో నీగ్రోల ప్రవేశాన్ని స్వయంగా నిరోధించడానికై కెన్నెడీ ఆజ్ఞను సైతం ధిక్కరించి యూనివర్సిటీ సింహద్వారం వద్ద గవర్నర్ వాలెస్ నేడు అడ్డుగా నిలిచారు.

అలబామా వ్యవహారాలలో అమెరికా జోక్యం కలుగచేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఐదు పేజీల ప్రకటనను వాలెస్ సిద్ధంచేసుకుని వచ్చారు.

కుమారి వియస్ మాలోన్ జేమ్స్ హుడ్ ఉభయులను అటకాయించడంలో ఫెడరల్ కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వును కూడావాలెస్ ధిక్కరించారు.

ఈ నీగ్రో విద్యార్థుల ప్రవేశాలలో గవర్నర్ భౌతికంగా ఏవిధంగానూ జోక్యం కలుగచేసుకోబోదని అమెరికా జిల్లా జడ్జి ఉత్తర్వు చేసారు. అయితే యూనివర్సిటి ఆవరణకు ఆయన రాకూడదని మాత్రం నిషేధం లేదు.

విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకునే ఆడిట్ లియామ్ వద్ద ఇద్దరు నీగ్రోలు కారులో కూర్చున్నారు.

యూనివర్సిటీ ఆవరణపై రెండు హెలికాప్టర్లు నిఘా నిస్తుండగా మూడు కార్లలో నీగ్రోలు వచ్చారు. మధ్య కారులోని పెనుకసీటులో వాలెస్ కూర్చుని ఉన్నారు. ముందు సీటులో ఇద్దరు మార్షల్స్ ఉన్నారు.

వాలెస్‌కు కెన్నెడీ ఆదేశం

వాషింగ్టన్, జూన్ 11 [రాయిటర్]

అలబామా యూనివర్సిటీలో నీగ్రో విద్యార్థులు ప్రవేశించకుండా అటకాయించాలనే నిర్ణయాన్ని "విడనాడవలసినదని గవర్నర్ వాలెస్‌ను ఆజ్ఞాపిస్తూ అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడు ఒక ప్రకటన జారీచేసారు.

అలబామా యూనివర్సిటీలో నీగ్రో విద్యార్థులు ప్రవేశించకుండా యూనివర్సిటీ ఆవరణవద్ద స్వయంగా అడ్డునిలుస్తానని చెబుతూ వాలెస్ అమలుపరచవలసిన సమయానికి అరగంట ముందుగా వైట్ హౌస్ ఈప్రకటనను వెల్లడిచేసింది.

అలబామా యూనివర్సిటీవద్ద పోలీసు కట్టుదిట్టాలు

టస్కలూసా, అలబామా జూన్ 11 (రాయిటర్)

అలబామా విశ్వవిద్యాలయంలో యిద్దరు నీగ్రో విద్యార్థులకు ప్రవేశం యిచ్చే సందర్భంలోజాతి వివక్ష దాడి విధానాలను పట్టుదలతో అమలు జరుపాలని కోరే జార్జివాలెస్ (గవర్నర్) ఫెడరల్ పరిశుద్ధాన్నికి వ్యక్తిగత ప్రతిఘటనను ప్రదర్శించటానికి ఉద్యుక్తుడైనాడు అందువల్ల, నేటిదినం 1,500 మంది సైనిక, పోలీసు దళాలను వినియోగించారు.

శ్వేతజాతి విద్యార్థుల విశ్వవిద్యాలయంలో యిద్దరు నీగ్రో విద్యార్థులు—విలియమ్ మెలోన్, జేమ్స్‌హూడ్‌లకు ప్రవేశాన్ని గురించి ఆయన స్వయంగా నేటి ఉదయం అలబామా విశ్వవిద్యాలయ ఆవరణలో ప్రవేశించవలసినట్టు తెలిపారు.

ఆ సమయంలో దాదాపు 20, 30 మంది ఫెడరల్ మార్షల్స్ విద్యార్థులను కారులలో విశ్వవిద్యాలయానికి తీసుకొనివస్తున్నారు. న్యాయశాఖాధికారులు, విశ్వవిద్యాలయపు ప్రధాన సింహద్వారంవద్ద, గవర్నరు ఎదుర్కొనటానికి కాచి వుంటారు. విశ్వవిద్యాలయంలో ప్రవేశించే విద్యార్థులను ఇంకెవరో చేర్చుకుంటారు.

ఈ విద్యార్థులను చేర్చుకోవటానికి అవసరమైన కృషియంతా జరుగుతుందని

(మిగతా 6వ పేజీలో)

పంచాంగం

బుధవారం
12-6-1963

శ్రీ శోభకృతు సంవత్సర జ్యేష్ఠ బహుళ పంచమి సాయంత్రం 5–14 వరకు శ్రవణం ఉదయం 9–48 వరకు వర్జ్యం పగలు 1–44 మొదలు 3–12 వరకు పంచమి తిథి.

వ్యాపారస్తులకు:— వెండిబంగారాలు నిలకడ, వ్రత్తి నూలు తేజి, నూనె దినుసులు తేజి, బియ్యం ధర పెరుగుదల.

రైతులకు:— పగలు 8 గంటల తరువాత అన్ని వ్యవసాయపు పనులకు మంచిది.

మంచి చెడ్డలు:— ప్రయాణాలకు శుభకార్యాలకు, కోర్టు వ్యవహారాలకు వృత్తి వ్యాపారాలకు, ఉద్యోగములో చేరుటకు, కాంట్రాక్టులకు, పెద్దలను దర్శించుటకు, మోసము జరుగకుండాను, గాయములు తగులకుండా చూచుకోవలెను.

అదృష్ట సంఖ్యలు:— 4–5–3

ఆంధ్రభూమి
బుధవారం జూన్ 12-63

కాంగ్రెస్ ప్రచారానికి బైరాగి చిట్కాలు

ఢిల్లీ పత్రికల ప్రత్యేక విలేకరుల కథనం ప్రకారం, కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఒక ప్రత్యేక పథకాన్ని తయారు చేస్తున్నారట. మొదటి చర్య: సెలవరి జీతాలిచ్చి కొందరినీ జీతాలు లేకండా కొందరినీ- కాంగ్రెస్ ప్రచారకులను బహుళంగా నియమించి పటణాలలోనూ పల్లెలలోనూ ప్రచారం చేయిస్తారట; రెండవ చర్య: కాంగ్రెస్ వేదాదళం వాలంటీర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతారట. వేతనాల ప్రచారకులూ వేతన రహిత ప్రచారకులూ అహర్నిశలూ శ్రమించి కాంగ్రెస్ ఆదర్శాలను ప్రజలకు వివరిస్తారట!

సంజీవయ్య గారికి తట్టిన మరొక శాస్త్రీయమైన ఆలోచన: ఆరువేలల కొకసారి ప్రతి మండల్ లో, తాలూకాలో జిల్లాలో- ఆ సాయిన రాజకీయ మహాసభలు జరిపి జాతీయ, అంతర్జాతీయ సమస్యలను చర్చిస్తారట!

వేతనాలిచ్చి కాంగ్రెస్ కార్యకర్తలను నియమిస్తే కొందరికి ఉద్యోగాలు దొరుకుతాయి. నిరుద్యోగం దారుణంగా ఉన్న రోజులలో అది కొంత నయమే ప్రతి మండల్ లోనూ తాలూకాలోనూ ఆరు నెలల కొకసారి రాజకీయ మహాసభలు జరిపాలంటే, ఏడాది పొడుగు వాగ్వాదాలు నిత్యమూ సభలు ఏర్పాటవుతాయి; అప్పుడు మంత్రులకు అసలు తీరిక ఉండదు ప్రతి మంత్రికీ చేతినిండా ప్రారంభోత్సవాలుంటాయి

ఈ పథకాలవల్ల కాంగ్రెస్ పార్టీకిగాని ప్రజాబాహుళ్యానికిగాని ఒరిగేది మాత్రం పూజ్యం. ప్రచారకుల వేతనాల మీద కాంగ్రెస్ పార్టీ ఎంత డబ్బు ఖర్చు పెడుతుందో, ఆ డబ్బు ఎక్కడ నుండి వస్తుందో తెలియదు "అభివృద్ధి విరోధకులైన" పెట్టుబడిదారులనుండి బహుళా విరాళాలు సేకరిస్తారు. మనషులు అభివృద్ధి విరోధకులుగానే డబ్బు సేకరణ పదార్థం కదా! ఆ చేత విరాళాలు స్వీకరించవచ్చును అభివృద్ధి తరం లేకపోగా అసలూ కాంగ్రెస్ రాజకీయ మహాసభలనే పరికీయడ పరికారం గ్రూపులూ, ముఠాతగాయిదాలూ అన్నీ బైటకు రావచ్చును. జాతీయ అంతర్జాతీయ సమస్యల చర్చ సంగతి దేవుడెరుగు ముదుములాతగా దాని చర్చకు వచ్చి ఉద్రేకాలు తెక్కువవుతాయి.

అసలు శ్రీ సంజీవయ్య గారికి తక్కిన కాంగ్రెస్ అగ్రవాయకులకూ, యీ పథకాలు ఆలోచించవలసిన అవసరం ఎందుకు కలిగిందయ్యా అంటే యిటీవలి ఉప ఎన్నికలలో ఓటమి వల్ల కలిగింది. తామెందుకు ఓడిపోయామా అని ఆత్మపరీక్ష చేసుకునే సరికి వాళ్లకు ఒకే కారణం కనిపించింది: కాంగ్రెస్ పాటించే ఆదర్శాలు ప్రజలకు అర్థం కాకపోవడం వల్ల వోట్లు వేయలేదు. అనగా అర్థమైతే అమాంతం వోట్లు వేసి గెలిపించి ఉండేవారని భావం! అంటే ప్రజలకు మనానీ ఆదర్శాలూ, కృషలానీ లోహియా ఆదర్శాలూ అర్థమయాయా? ఆ ముగ్గురి ఆదర్శాలూ ఒకటి కావు! పైగా పరస్పరం చుక్కెదురు! వాటిలో వేటిని ప్రజలు ఆదరించినట్టు?— కాంగ్రెస్ పెద్దలు స్పష్టంగా ఆలోచించినట్టు లేదు.

కాంగ్రెస్ పెద్దల పెద్ద దౌర్బల్యం అదే; నిజాన్ని చూడనొల్లరు. ఏ పరిస్థితి నెదుర్కోవడానికైనా బైరాగి చిట్కాలాలోచిస్తారే తప్ప, ప్రాజ్ఞతతో ఆలోచించరు.

ప్రజల వ్యతిరేకతకు కారణం కాంగ్రెస్ ఆదర్శాలు అర్థం కాకపోవడం కాదు: ఏ ఒక్క ఆదర్శాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆచరణలో పెట్టలేక పోతున్నవి. పార్టీ లక్ష్యాలనేవి గాలిలో వేలాడవు వాటిని ప్రజలకు ప్రబోధించనక్కరలేదు: తమకు తాము ప్రబోధించుకుని, ఆచరించి చూపినవాడు ప్రజలు గౌరవిస్తారు. వోటు వేస్తారు. అంతేగాని కొన్ని వేలమంది ప్రచారకులకు జీతాలిచ్చి ఊదిదించినంత మాత్రాన ప్రయోజనం ఉండదు. కాంగ్రెస్ లక్ష్యాలను నిజంగా ప్రచారం చేయగలిగేది కాంగ్రెస్ ప్రభుత్వపు పరిపాలనా విధానం. అది నిష్కలంకంగా ప్రజాహితంగా ఉంటే వేరే ఏ ప్రచారమూ అక్కరలేదు అది లోపభూయిష్టంగా ఉన్నప్పుడు ఎన్ని ప్రచారాలైనా ఏమి చెయ్యవు. ఈ చిన్న విషయం కాంగ్రెస్ పెద్దలకు తెలియదా?- అంటే, తెలుసు కాని ప్రవర్తనను మార్చుకుని, సాంఘిక రహితంగా పరిపాలించడం కష్టం; జీతాలిచ్చి ప్రచారం చేయించడం సులభం అంటేత రెడో కార్యక్రమాన్ని తలపెట్టారు.

పార్టీ దానంతట అది ఏమీ చెయ్యలేదు. పార్టీ తరపున ప్రభుత్వాలు నడిపే వారి కృషి ఫలితాలను బట్టి పార్టీకి ప్రజాదరణ ఉంటుంది. అంచేత ప్రభుత్వం విధానాలు ముందుగా మారాలి. మోయలేని సమస్యల భారం, నిర్బంధ పొదుపు పథకం, పరిపాలనలో సాంఘిక వ్యయం లేక పోవడం, ప్రభుత్వంలో అవినీతి, ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం, మందకొడిగా నడిచే క్యూరీ క్రిసీ- వీటన్నిటి వల్లా ప్రజలు అమితంగా బాధ పడుతున్నారు వాటిని రూపుమాపే పథకాలు సంజీవయ్య గారు వేసే బాగుంటుంది. ఆ పని అయన చేతులలో లేదు. తక్కిన పథకాలు ఎన్ని వేసినా ఏం ప్రయోజనం? వాణిజ్య రంగంలో సరుకుల విక్రయానికి అడ్వర్టైజ్ మెంట్లు తోడ్పడతాయిగాని, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీకి బలం చేకూర్చవు. నీతివంతమైన ప్రజారంజకమైన పరిపాలన ఒకటే పాలక వర్గానికి శరణ్యం.

రాజకీయ పర్యావలోకనం

అమెరికన్ ఆయుధ సహాయానికి అవాంతరాలా?

జీవితంలో అన్నిటికన్నా దుర్లభమైన విషయం తనకేమి కావాలో తెలుసుకొనలేక పోవడం అంటారు. వ్యక్తిగత జీవితంలో ఇట్టి అమాయకత్వం ఎంత ఉపద్రవానికి దారి తీస్తుందో దేశ రాజకీయ జీవితంలో కూడా అంతే. తానేమిటో, తనకేమి కావాలో తెలుసుకోవాలంటే ఆ తెలివితేటలు ఇంకో జ్ఞానం మీద ఆధారపడతాయి. తానేమిటో తానేమి కావాలో తాను నివసిస్తున్న ప్రపంచం ఎట్టిదో నగరాల లోకజ్ఞానం అవసరమంటారు. ఈ సూత్రాలను మన దేశ రాజకీయాలకు వర్తింపచేసి చూస్తే మన మెచ్చుటున్నామో అర్థమవుతుంది. మెరుస్తున్నదంతా బంగారెట్లయితే కాదో (14వ వన్నె బంగారు తర్వాత బంగారు ఏదో చెప్పలేదనుకోండి!) నేడు మిత్రులుగా కనుపించేరకం రేపు రాజకీయ రంగంలో శత్రువులు కారని గ్యారంటీ ఏమీ లేదు. స్వాతంత్ర్యం పేరుతో ప్రపంచంలో జరిగిన మార్పులన్నీ నిజంగా స్వాతంత్ర్యం కొరకే జరిగాయని మనం భావించాము. స్వాతంత్ర్యం పొందిన దేశమంతా మన మిత్ర రాజ్యమని భ్రమపడ్డాము.

ఈ క్రమంలోనే పొరుగు దేశమైన చైనాను నమ్మి "హిందీ చైనా భాయీ భాయీ" భజనలో పడ్డాము. మనం ఒకందుకు ఇది మంచిదనుకుంటే—చైనాకు యీ కాలం చక్కగా కలసివచ్చింది. పొరుగుతో పోరులేదు కావున దేశ రక్షణకవసరమైన ఆయుధబలం అనవసరమనుకున్నాము. సరిగ్గా చైనాకు కావలసింది అదేనాయే మన పనిలో మనం వుంటే—చైనా దాని ప్రయత్నాలలో అది వుంది. దండయాత్రతో మనల దిగ్భ్రమలో పెట్టింది. అప్పటికి గాని మనకు అర్థంకాలేదు మన ప్రక్కఇంటి మిత్రుని నిజస్వరూపం దీనికి కారణం నన్నడిగితే చైనావాది కాదంటాను. నీ నేమం నీవు చూసుకోవాలి గాని ఎవరో మోసం చేశారంటే ప్రయోజనం? కమ్యూనిజం, దాని పరిణామం, ఫలితాలు అంచనా వెయ్యటం మనకు చేతకాక చైనానను కుంటే లాభంలేదు.

ఏమయితేనేం ఉపద్రవంలో పడ్డ మనకు ఆయుధసహాయం కావాలి. కమ్యూనిస్టు ప్రమాదమును అరికట్టడానికి తగిన ఆయుధసహాయం పశ్చిమ దేశాలు మాత్రమే చెయ్యగలవు. అందుకు వారు ఘనసిద్ధతను తెలుపడమేకాకుండా— తక్షణ సహాయం చేశారు కూడాను. అమెరికా చేతులలో భ్రష్టుపడితే కమ్యూనిస్టు చైనా మేకపోతు గంభీర్యం కాస్తా ముగుస్తుంది. కూల్చివాలో కామ్రేడ్ కృశ్చేవ్‌కు జరిగిందే అది చైనాతలుచుకుంటే "అడ్డేది— ఎదురేది— అదిగదిగో ఎర్రరథచక్రం గదిమింది" అది దాని పోషణలో బ్రతికేస్థానిక ఏజంట్ల పుకారులతో పొరుగుదేశాల పుకాయించి నెట్టుక పోవడం దాని ఎత్తుగడ. అమెరికాతోతలపడితేఆ పుకాయింపు బ్రద్దలైతే

క్రిటిక్

పరపతి పెడుతుంది. అందుకనే దానికదే చైనాయుద్ధ విరమణఅనేసింది.

కాని ఆక్రమిత ప్రాంతాలు వదలనంటుంది. పట్టుకొన్నవి వదలపెట్టడమే యుద్ధమయితే—చైనాకు విచ్చేతి యుద్ధం చేసిందంటారా? అవిశాపాడు కోవడం దాని పని అయితే—ఆ ప్రాంతాల విముక్తి చెయ్యడం మనపని అంటే అర్థం అది కాదన్నా—మనం కావాలన్నా తిరిగి పొరుతప్పదన్నమాట. ఆ విధంగా వివాదం అపరిష్కృతంగా వుండిపోతే— అసియాసంతా కమ్యూనిస్టు రాజ్యం చేస్తానంటే చైనా అంత్య ఆశయం వుండనేవుంది కావున మనం అన్ని విధాలా సంసిద్ధం కావాలి. మనకు కావలసినంత ఆయుధపుటు తృప్తిఇతరిపై ఆధార పడకుండా స్వయంగా వుత్పత్తి చేసుకొనడమయినా, దేనికయినా అని వాక్యం. ఆ ప్రయత్నం సాగుతున్నా అది నేటి అత్యవసర పరిస్థితికి సమాధానం కాదు కావున అమెరికా—దాని మిత్ర రాజ్యాలను మన దీర్ఘకాల తాత్కాలిక అవసరాలకు ఆయుధ సహాయం అడిగాము. గత ఆరు మాసాలుగా తీరని రాయబారాలు సంప్రదింపులు సాగిపోతునే వున్నాయి కాని సంతృప్తికరమైన ఒడంబడికలు కుదిరినట్లు లేదు.

తాత్కాలిక రక్షణకు అవసరమైన సామగ్రి ఎంతయినా ఇస్తాముకాని దీర్ఘకాల అవసరాలకు ఇవ్వట్టుండి ఆయుధ నిలవలు ఇవ్వటంలో అమెరికా జాప్యానికి దాని రాజకీయ అంచనాలు అడ్డు వస్తున్నట్లు తెలుస్తూంది. భారతదేశం స్వీయ రక్షణకు మాత్రమే దీర్ఘకాల ఆయుధ నిలువలు కావాలంటుందని ఆ విధంగా అమెరికా దాని మిత్ర దేశాలు ఆయుధాలతో భారత దేశాన్ని నింపివేస్తే చైనా తన ఎత్తు గడలు తాత్కాలికంగా మార్చివేసి — భారత దేశంపై దండయాత్రను వాయిదావేసి మిగిలిన చిన్న పొరుగు దేశాల ముగించివేయను పూనుకోవచ్చునని ఆ పరిస్థితిలో ఆ చిన్న దేశాలను నిలదొట్టి కమ్యూనిస్టు ఉపద్రవమును ఎదుర్కోవను పెద్దఎత్తున ఆయుధ సహకారం అవసరమవుతుందని, అట్టి సంక్షోభంలో భారత దేశ పాత్ర ఏమిగావుంటుందో అమెరికన్లు వూహించ లేకుండా వున్నారని—అంటే కమ్యూనిస్టు చైనా మాదేశంపై పడితే ప్రతిఘటిస్తామేగాని ఎవరినో తంతుంటే అడ్డంపోను మాకేం పట్టిందీ? మాది అలీనదేశం కదా అనేసి, ఆయుధ నిలవలను, స్థావరాలను కమ్యూనిస్టు వ్యతిరేక ప్రతిఘటనకు ఉపయోగించు కొనను నీలు లేదంటే ఏమి కావని అమెరికా అనుమానంలో పడిందని వినికిడి ఈ కారణంగానే ఇంత జాప్యం జరుగుతూందని — తాత్కాలిక రక్షణకు కావలసినదంతా ఇస్తూనే—దీర్ఘకాల అవసరాల సంగతి ఆలోచనలో పెట్టారని అంటారు. రాజకీయ అంచనాలలో అంగీకారం కుదరకుంటే— వాటిని సాధించను వెయ్యవలసిన వలయం. ఎత్తుగడలలో పొత్తు దొరకదు. అవిధంగా ధ్యేయం ఒకటిగానే ధ్వనించినా— ఆచరణలో తలఎత్తి వ్యత్యాసములు అసలుకే ఒక్కొక్కప్పుడు మోసంతెస్తుంటాయి. అందుకనే పెద్దలు "నీవేమిటి? నీ కోరిక ఏమిటి, అదిఎల్లా సాధించదలచుకొన్నావు వగైరా విషయాలలో విస్పష్టంగా వుంటే— నిన్ను ఇతరులు అర్థం చేసుకొనడం సులువు అవుతుంది అంటారు. కమ్యూనిజం విషయంలో భారత ప్రభుత్వ వైఖరి స్పష్టంకానంత కాలం, ఇట్టి చిక్కులు తగులుతూనే వుంటాయేమో!

పోప్‌జాన్‌కు జనరల్ అసెంబ్లీ శ్రద్ధాంజలి

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్
జూన్ 11 (రాయిటర్)

క్రైస్తవ జగద్గురువు పోప్ జాన్ (23) అసమయానికి సంతాప సూచకంగా జనరల్ అసెంబ్లీలో హాజరైన వివిధ దేశాల ప్రతినిధులు నిన్న మౌనంగా నిలబడి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంలో అధ్యక్షత వహించిన డాక్టర్ జర్మన్ బియా (కొలంబియా) "మానవజాతి చరిత్రలోని గొప్ప మతనాయకులలో ఒకరు"గా పోప్ జాన్‌ను అభివర్ణించారు. క్రైస్తవ ప్రధాన గురువు మరణానంతరం జనరల్ అసెంబ్లీ జరిపిన ఈ మొదటి సమావేశంలో డాక్టర్ బియా, అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ జఫరుల్లాఖాన్ పఠనాన్ని జోహారులర్పించారు. శ్రీ ఖాన్ ప్రస్తుతం సోవియెట్ యూనియన్ పర్యటనలో ఉన్నారు.

సిద్ధాంత రీత్యా విభేదాలు, వ్యతిరేక అభిప్రాయాలు ఉన్న వారైనా సరే ప్రజలందరూ కలిసి కట్టుగా ఉండాలన్నదే పోప్ జాన్ అభిమతం అని డాక్టర్ బియా పేర్కొన్నారు.

సంఘంలో ధర్మం, న్యాయం పరిరక్షించాటానికి, సర్వ మానవులకు తమ తమ ప్రాథమిక హక్కులను పాటించుకోటం కోసం సమానమైన అవకాశాలను కల్పించటానికే, పోప్ జాన్ కట్టుబడి ఉండేవారని ఆయన అన్నారు.

ఆయన విడిచిపెట్టిన విలువనామా ఈ శతాబ్దంలో సాంఘికంగా, అత్యంత ప్రాధాన్యం కలిగిన పత్రమని డాక్టర్ బియా అన్నారు.

ఆయన పవిత్ర స్మృతిచే బోధనలచే మనం ఉత్తేజితులు కావాలనికూడా ఆయన అన్నారు.

రష్యాతో ఒప్పందంపై అమెరికా కాంగ్రెస్‌లో ద్వివిధాభిప్రాయాలు

వాషింగ్టన్, జూన్ 11 (ఎ.పి.)

అణ్వస్త్ర పరీక్షల నిషేధం పై మాస్కోలో జరగనున్న చర్చలు శీఘ్రాగ్ర మహాసభకు దారి తీయగలదని అమెరికా సెనేట్‌లో డెమొక్రాట్ సభ్యులు ఆశాభావం వ్యక్తంచేశారు. కానీ ఈ చర్చలవల్ల మరోసారి రష్యా మోసంలోపడే ప్రమాదంఉన్నదని రిపబ్లికన్ సభ్యులు అనుమానం ప్రకటించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం కుదుర్చుకోవడానికి ఈ చర్చలు రష్యాకు మరో మినహాయింపు నివ్వడమేనని ఇల్లినాయస్ రిపబ్లికన్ పార్టీ నాయకు శ్రీ ఎవరెట్టా డర్క్‌సన్ అన్నారు.

"అణ్వస్త్ర పరీక్షలు జరపరాదనే నిబంధనకు రెండేళ్ళ క్రితమే రష్యా ఒకసారి ఉల్లంఘించి ఉండగా మళ్ళీఇప్పుడు వాతావరణంలో పరీక్షలు జరప బోమని మనకు మనం విధించుకుంటున్న ఆంక్షను అరుదించ వలసిదేనా" ఆయన ప్రశ్నించారు.

"ఇటువంటి చర్చల ఫలితాలు" కెన్నెడీకి పూర్తిగా తెలుసునని, చాలా జాగ్రత్తగా పథకం వేసుకునే అమెరికా ఈ చర్చలకు హాజరవుతూందనీ మిన్నసోటాడెమొక్రాటిక్ పార్టీ ఉపనాయకుడు సమాధాన మిచ్చారు. ఈ విషయంపై కెన్నెడీకి పూర్తి సమాచారం తెలుసునని ఆయన అన్నారు.

ఈ మాస్కో చర్చలు విదేశాంగ మంత్రుల సమావేశానికి దారి తీయగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు. ఈ విషయంపై చర్చలకు కెన్నెడీ హాజరు కాదగినపరిస్థితి తెలకొంటేఆయనహాజరవుతారని అన్నారు.

కెన్నెడీ స్వయంగా మాస్కోవెళ్ళే అవకాశం ఉన్నదని, ఆయన అన్నారు. సంఘటితంగా సెనెట్ సభ్యులు బలపరిచారని, శ్రీ జోసెఫ్, ఎ. క్లార్క్ (డెమొక్రాట్ పెన్సిల్వేనియా) అన్నారు.

మన అణ్వస్త్ర బలశక్తిపై మనకు సంపూర్ణ విశ్వాసం కుదిరేవరకూ అణ్వస్త్ర పరీక్షలను కొనసాగించవలసినదే" నని శ్రీచారి గోల్డ్‌వాటర్ (రిపబ్లికన్ అరిజోనా) అన్నారు.

రష్యాతో చర్చలు జరపడం వల్ల హాని ఏమీలేదని, అయితే "అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల"కు లోగడ ఒకసారి ఒప్పందం కుదుర్చుకొన్నప్పుడు రష్యా మోసం చేసిన విషయాన్ని మరవరాదని మరొక రిపబ్లిక్ సభ్యుడు శ్రీ జార్జి ఎకెన్ అన్నారు.

కెన్నెడీ ప్రసంగంలోని కొన్ని అంశాల పట్ల టాస్ వార్త సంస కినుక

మాస్కో, జూన్ 11 (ఎ.పి.)

అణ్వస్త్ర నిషేధ ఒప్పంద చర్చలగురించి అమెరికన్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో ప్రెసిడెంట్ కెన్నెడీ చేసిన ప్రసంగంలోని కొన్ని అంశాలకు టాస్ వార్తా సంస్థ నిన్న విమర్శించినది.

ప్రెసిడెంట్ తమ ప్రసంగంలో కమ్యూనిస్టు కూటమి తన రాజకీయ ఆర్థిక వ్యవస్థలను ఇతరుల ప్రయోజనానికి ప్రయత్నించడం వల్లనే ప్రపంచంలో ఇప్పుడు ఉద్రిక్త ఉన్నదనే నిరాధారమైన అమెరికన్ ప్రచారాన్ని తీసుకురాకుండా ఉండలేక పోయారు.

"తమ విధానాన్ని ఇష్టంలేని వారెవరిపైనా రద్దు చానినీ అమెరికా యత్నించడం లేదని అయితే ప్రపంచంలో ఏ విధానంలోనే కాని శాంతియత పోటీకి దిగడానికి సిద్ధమేనని కూడా శ్రీ కెన్నెడీ చెప్పుకొన్నారు. అని టాస్ పేర్కొన్నది.

మాస్కోలో శీషా పత్రికా గోష్ఠి:

కొత్త ఒప్పందం ప్రకారం రష్యాతో వాణిజ్యం గరిష్ఠ స్థాయికి పెరుగుదల

మాస్కో జూన్ 11 (రాయిటర్)

నిన్నటి కొత్త ఒప్పందం పై సంతకాలు జరగడంతో ఇండియాతో విస్తృత వాణిజ్య సంబంధాలుకల ఐదు దేశాలలో రష్యా ఒకటయిందని భారత అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీమనూభాయ్ షా నిన్న యిక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

ఈ నూతన పంచవర్ష ఒప్పందం ప్రకారం రష్యా భారత వాణిజ్యం సగటున సాలీనా 40 కోట్ల రూబుళ్ళ మేరకుఉంటుందని అన్నారు. ఏ రెండు దేశాల మధ్యే కాని వీలున్న గరిష్ఠ ప్రమాణపు వాణిజ్యం ఇది అని ఆయన అన్నారు.

ఇండియా, రష్యాల మధ్య వాణిజ్యం

దీర్ఘకాలిక ఒప్పందంపై మాస్కోలో సంతకాలు

మాస్కో జూను 10 (యు ఎస్ ఐ)

ఇండియా-రష్యాల మధ్య వాణిజ్యంపై కొత్త దీర్ఘకాలిక ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి

భారత విదేశ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా సోవియట్ విదేశ వాణిజ్యశాఖ మంత్రుల కోలాయ్ పాటాలేవ ఈ ఒప్పందపై సంతకాలు చేస్తారు మూతన ఒప్పందం వల ఉభయ దేశాలమధ్య వాణిజ్యం రెండురెట్ల పెరుగుతుంది.

బీహార్‌లో బొగ్గు గనుల తవ్వకం

ఇండియా-ఫ్రాన్స్‌ల ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ.)

బీహార్‌లోని కరన్‌పుర భూములలో బొగ్గుగనుల తవ్వకపు ప్రాంతాన్ను గురించిన ఇండియా—ఫ్రాంసుల ఒప్పందపు పత్రముపైన నేటిదినం ఇండియా ఫ్రాంసు ప్రతినిధులు యిక్కడ సంతకాలు చేశారు.

ఈ ఒప్పందాన్ని అనుసరించి ఫ్రెంచి ప్రభుత్వం, సాంకేతిక నిపుణులవ్యయము పరికరముల వాడకపు తరుగుదల, గనుల పరిశీలన క్రింద ప్రెంచి ప్రభుత్వం రూ. 10 లక్షలు వ్యయం భరిస్తుంది.

మనం దేశంలో యిదివరకెన్నడునూ వుపయోగించనట్టి పద్ధతులలో, ఫ్రాంసులోని విధానముల ననుసరించి బొగ్గు గనుల త్రవ్వకము, ఉత్పత్తి వల్ల భారత దేశము విశేష ప్రయోజనం పొందుతుంది.

ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరించటానికి ఇంజనీరింగు నైపుణ్యము, గనుల అనుభవము కావాలి. సేషనల్ కోల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ మైనర్లతో పాటు ఫ్రెంచి ప్రభుత్వం కూడా భాగస్వామిత్వం వహిస్తుంది.

ఈ ఒప్పందంపైన ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమూర్తి ఫ్రెంచి ఎంబెసీ ఆర్థిక వ్యవహారాల సలహాదారు జె. బెర్నార్డ్ సంతకాలు చేశారు.

రష్యాలో బాంబర్లు, యుద్ధనౌకల ఉత్పత్తి

విరమణకుకారణాలు

మాస్కో, జూన్ 11 (రాయిటర్)

పూర్తిగా అభేద్యం కాని కారణంగా బాంబర్లను, యుద్ధనౌకలను నిర్మించడం సోవియట్ యూనియన్ నిలిపివేసిందని కృశ్చేవ్. తనకు చెప్పినట్టు బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ నిన్న ఇక్కడ అన్నారు.

క్రెమ్లిన్‌లో నిన్న మూడు గంటల పాటు హెరాల్డ్ విల్సన్ తో మాట్లాడిన సందర్భంలో కృశ్చేవ్ పై విషయం చెప్పారు.

బ్రిటిష్, ఫ్రెంచి అణ్వస్త్ర బాంబర్ దళాలకు సైనికప్రాధాన్యం ఏ మాత్రం లేదని మానవ చోదిత బాంబర్లవల్ల సోవియట్ యూనియన్‌కు హానిజరగగలదనుకోవడం హాస్యాస్పదమని కృశ్చేవ్ అన్నారని శ్రీ విల్సన్ తెలిపారు.

క్రెమ్లిన్‌కు ఎదురుగా ఉన్న తన హోటల్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జర్మనీ గనక అణ్వస్త్ర శక్తిగా తయారయ్యే పక్షంలో ప్రాక్పశ్చిమ దేశాల మధ్య సంబంధాలలో మౌలికమైన మార్పు రాగలదని సామ్యవాతావరణ మేర్పడడం దాదాపు అసంభవం కాగలదని కృశ్చేవ్ అన్నట్టు బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు శ్రీ విల్సన్ తెలియజేశారు.

రష్యాలో ఆస్ట్రేలియా దౌత్యోద్యోగి బహిష్కరణ

మాస్కో, జూను 11 (ఎ.పి.)

మస్కోలోని ఆస్ట్రేలియా దౌత్య కార్యాలయం మొదటి కార్యదర్శి శ్రీ డబ్ల్యు. ఎల్. మారిసన్‌పై గూఢచారి కార్యకలాపాలు నిర్వర్తించాడన్న నేరం ఆరోపించి, సోవియెట్ యూనియన్ విడిచి వెళ్ళి పొవలసిందిగా కోరారు.

సోవియెట్ పౌరులకు పశ్చిమ దేశాల పత్రాలను అమ్ముతున్నట్టు కూడా అయినపై నేరం మోపారు.

సోవియెట్ విదేశాంగ మంత్రిత్వశాఖ చేసిన ఈ నేరారోపణను సోవియట్ అధికార వార్త సంస్థ టాస్ విడుదల చేసింది.

దౌత్య కార్యాలయంలో రెండవ స్థానాన్ని ఆక్రమిస్తున్న శ్రీ మారిసన్ సోవియట్ యూనియన్ నిర్ణయంపట్ల వెంటనే వ్యాఖ్యానం చెయ్యటానికి నిరాకరించారు.

శ్రీ ఆర్థర్ లాల్ హర్షం

జెనీవా, జూన్ 11. (రాయిటర్)

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మూడు రాజ్యాలమధ్య మాస్కోలో జరగనున్న చర్చలు "చాలా హర్షనీయమైన చర్య" అని నిరాయుధీకరణ మహా సభలోని భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ వ్యాఖ్యానించారు.

అణ్వస్త్ర పరీక్షలనిషేధంపై ఒప్పంధం జరగగలదనే శాము ఆశిస్తున్నారా అని ప్రశ్నించగా శ్రీ ఆర్థర్ లాల్ రాయిటర్ విలేకరితో ఇలా అన్నారు.

"ఇటీవల కొన్ని చర్చల అనంతరం నైనా కొనడంవల్ల ఒప్పందంకుదుర్చుకోవాలనే దృఢ సంకల్పం వారిలో ఉన్నట్టు కనిపిస్తున్నది. అందువల్ల కొంత అభివృద్ధి సాధించ గలరనే ఆశిస్తున్నాను!

ఈ చర్చల పట్ల శ్రీలాల్ హర్షం వ్యక్తపరిచడంలో నిరాయుధీకరణ మహాసభలోని తటస్థ రాజ్య ప్రతినిధులు పైభరి కూడా స్థానంలో వ్యక్తం చేసారని దౌత్య పరిశీలకులు అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ప్రాక్పశ్చిమాల మధ్య ఒప్పందం కుదరడానికి తటస్థ రాజ్యాల ప్రతినిధులు లోగడ చేసిన కృషిలో శ్రీ లాల్ ప్రముఖ పాత్ర వహించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ చర్చలలో నెలకొన్న ప్రతిష్టంభన తొలగించడానికి నిరాయుధీకరణ మహాసభలోనూ బయటా కూడా ఎనిమిది తటస్థ రాజ్యాల వారు కృషి చేస్తారని, అమెరికా, బ్రిటన్, రష్యాలతో చర్చలు జరప వచ్చని పరిశీలకులు అన్నారు.

జర్మనీ హర్షం

బాన్, జూన్ 11 (యు.ఎస్.ఐ.)

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కోలో చర్చలు జరపనున్నట్టు కెన్నెడీ చేసిన ప్రకటనపట్ల సంతృప్తి ఆమోదాలను వ్యక్తంచేస్తూపశ్చిమజర్మనీ నిన్న హర్షం ప్రకటించింది.

వాతావరణంలో ఎవరూ అణ్వస్త్ర పరీక్షలు జరపకపోతే శాంతి ప్రారంభించాలోమని అమెరికా ప్రకటించింది.

ప్రపంచ తక్షణ సమస్యను పరిష్కరించుకొనడానికి కృషి చేస్తున్నట్టు అమెరికా మరోసారి రుజువు చేసినదని ప్రభుత్వ ప్రధాన ప్రతినిధి అన్నారు.

"మాస్కో చర్చలు ఫలించ గలవనే జర్మనీ ప్రజల ఆశాభావమని" ఆయన అన్నారు.

ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యల పట్ల ప్రదర్శించే పైభరిలో అనుకూలమైన మార్పుకు ఇది బోధం చేస్తే పశ్చిమ జర్మనీ సమస్యపై చర్చలు కనీసం మెరుగైనవాతావరణం నెలకొనగలదని ఆయన అన్నారు.

వివిధ వార్తలు

తలిదండ్రుల ఆస్తిలో మొగపిల్లలతో పాటు ఆడపిల్లలకూ సమానహక్కులున్నాయి ఇప్పుడు. అయితే ఎంత మంది ఆ హక్కుల్ని వినియోగించుకుంటున్నారు.? కొడుకుల మీద కోపం వచ్చినప్పుడు మాత్రం తండ్రి "పోండి దరిద్రుల్లారా?" ఆస్తంతా ఆడపిల్లలకు వ్రాసేస్తా" ననడం తప్పిస్తే హక్కుప్రకారం వాళ్ళకిస్తానన్న అలవాటు మన పెద్దలకింకా కలుగలేదు. ఇక పోతే వరులకు అజ్ఞానమే వున్నట్టు కనపడడం లేదు. "తలిదండ్రులకు ఉన్న ఆస్తిలో పిల్లలకు కూడా ఒకభాగం వస్తుందన్న స్పృహే ఎత్తవలసిన అగత్యం ఏముంది? ఇక పవరయ్యా హక్కును వినియోగించుకోవడానికి ఆలోచిస్తున్నారూ అంటే, ఈ చట్టం అమలులోకి రాకపూర్వం పెళ్ళిళ్ళయిన వారి భర్తలు ఎంతో మంది "మీ నాన్న మీద దావావెయ్యి. మీ అన్న దమ్ములమీద దావా వెయ్యి, నీకు మీ నాన్న ఆస్తిలో వాటా ఉందికదా" అంటున్నారు. అలాంటిపరిస్థితుల్లో ఇటు భర్త మాట కాదనే సాహసం లేక, అటు తలిదండ్రులు, అన్న దమ్ముల మీద దావా తేవడానికి మనసొప్పక సత మతమవుతూ ఉంటారు ఆడ పిల్లలు. ఇదీ ఆస్తిహక్కుల పరిస్థితి వాస్తవానికి.

ఇక పెళ్ళిళ్ళ విషయంలో బహుభార్యాత్వ నిషేధం, చట్టంవరకూ బాగానే ఉంది. పూర్వం అయినా హిందువులలో ఏ కారణమూ లేకుండా ఐదు భార్యలను చేసుకున్నవారు ఎక్

రాష్ట్రపతికిన్యూయార్క్ యూనివర్సిటీ గౌరవ పట్టం ప్రదానం

న్యూయార్కు, జూన్ 11

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు న్యూయార్కు యూనివర్సిటీ మంగళవారం(జూన్ 11నాడు) గౌరవ డాక్టర్ పట్ట ప్రదానం చేసి గౌరవించింది. ఇందుకుగాను ఈ విశ్వవిద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవం ఏర్పాటు చేసింది. అమెరికాలో ఉన్న పది రోజుల లోనూ భారత రాష్ట్రపతికి గౌరవ పట్టాలు ఇచ్చిన యూనివర్సిటీలలో ఇది మూడవది.

యూనివర్సిటీ ప్రెసిడెంటు డాక్టర్ జేమ్సు ఎం. హెస్టర్ పదస్థాన ప్రసంగంలో డాక్టర్ రాధాకృష్ణన్ గురించి ఇలా అన్నారు:

"తన అద్భుత ప్రతిభా ప్రాభవాలను మానవాత్మక వికాసానికి, మానవకోటి యోగక్షేమాల నిమిత్తం అంకితంచేసిన సాంస్కృతికరంగం నేత, ప్రపంచ వ్యవహార దక్షుడు."

ఈ ప్రత్యేక స్నాతకోత్సవం భారత రాష్ట్రపతిని సమ్మానించటానికి వాండర్‌బర్డు మందిరంలో మొదటి అంతస్థులో జరిగింది. ఈ మందిరం వాషింగ్టన్ స్క్వేర్‌లో ఉన్నది.

ఈ ఉత్సవానికి పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. ఈ సదస్యుల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీ అగు డాక్టర్ తామస్ సి. పోలాక్ సమర్పణ ప్రకటన చదివారు. తత్వవేత్తగా, అధ్యాపకులుగా, గ్రంథకర్తగా మేధావి వర్గనాయకుడుగా, రాజనీతి కోవిదుడుగా డాక్టర్ రాధాకృష్ణన్ ప్రజ్ఞావిశేషాలను ఈ ప్రకటనలో ఆయన ఉగ్గడించారు. డాక్టర్ సెనాటర్ గౌరవ పట్ట ప్రదానం చేయగా, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, నిర్వాహక ఉపాధ్యక్షులూ నగు డాక్టర్ డి. స్టాడర్టు పండిత శిరస్త్రాణాన్ని డాక్టర్ రాధాకృష్ణన్ తలపై అలంకరించారు.

నూయార్కు యూనివర్సిటీ ప్రయివేటు నిధులతో ఏర్పాటైన నిర్వహింపబడుతున్న విద్యాసంస్థ దీనికి 15 ప్రధాన విద్యాబోధన విభాగాలు, కళాశాలలు, పాఠశాలలు అనుబంధంగా ఉన్నవి. ఇవి నగరంలో వేరువేరు చోట్ల ఉన్నవి. ప్రధాన కార్యాలయం మాత్రం వాషింగ్టన్ స్క్వేర్‌లో ఉంటుంది. ఈ యూనివర్సిటీలో మొత్తం 43,218 మంది విద్యార్థులున్నారు. వీరిలో 164 మంది భారతీయులు, వీరిని న్యూయార్కు ప్రాంతంలో చదువుతున్న ఇతర భారతీయ విద్యార్థులను ఆహ్వానించి స్నాతకోత్సవం అనంతరం రాష్ట్రపతితో సమావేశం ఏర్పాటు చేశారు.

డాక్టర్ పోలాక్ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను గౌరవ పట్ట ప్రధానం చేయవలసిందిగా ప్రతిపాదిస్తూ ఇలా ఉపన్యసించారు.

"సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రసిద్ధ తత్వవేత్త రాజనీతి విశారదుడు. 1888 లో భారత దేశంలో జన్మించారు. మద్రాసులో విద్యాభ్యాసం చేశారు. మొదట మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో అధ్యాపకులుగా జీవితం ప్రారంభించారు. అప్పటినుంచి పలు విశ్వవిద్యాలయాలలో ఉపన్యాసకులుగా ఆచార్యులుగా పని చేశారు. కలకత్తా విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రాచార్య పదవి, ఆక్సఫర్డు విశ్వవిద్యాలయంలో ప్రాచ్య మత, నీతి శాస్త్రాలలో శాల్డింగ్ ప్రొఫెసర్‌షిప్ (ఆచార్యత్వం)కూడా ఉన్నది. తత్వశాస్త్రం గురించి ఎన్నో వ్యాసాలు వ్రాశారు. ప్రాచ్య తత్వశాస్త్ర విమర్శకులలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్నారు. ఉన్నత విద్యారంగంలో ప్రముఖ నాయకులైనారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా పనిచేశారు. పారిస్ ప్రజ్ఞా ప్రభావాలు విద్యాసంస్థలకే పరిమితం కాలేదు. నానా జాతి సమితి తాలూకు అంతర్జాతీయ మేధావుల సహకార సంఘంలో సభ్యులుగా పనిచేశారు. యునెస్కో నిర్వాహకవర్గం అధ్యక్షపీఠం అలంకరించారు. భారత చేతానికి రూఢిగా, ఉపరాష్ట్రపతిగా పని చేసి ప్రస్తుతం రాష్ట్రపతిగా ఉంటున్న రాజ

నాగర్‌కర్నూల్ హాస్టల్ కార్యవర్గ సమావేశం

నాగర్‌కర్నూల్, జూన్ 11

కస్తూరి స్మారక హరిజన బాలికల హాస్టలు కార్యవర్గ సమావేశం ఈ నెల 7వ తేదీన నర్మదాబాయి అధ్యక్షతన జరిగినది.

1963–64 సంవత్సరములో 25మంది విద్యార్థినులకు హాస్టలు వసతి సౌకర్యం కల్పించడా నిర్ణయిస్తూ అదనంగా 8 గ్రాంటును మంజూరు చేయవలసినదని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నూతన సంవత్సరమునకు శ్రీ జి.వి. సుబ్బారావు అధ్యక్షులుగా శ్రీమతి నర్మదాబాయి ఉపాధ్యక్షురాలిగా శ్రీమతి జి. అలివేలమ్మ కార్యదర్శిని గాను మరి నలుగురు సభ్యులను ఎన్నుకున్నారు.

శంకర్ విద్యాపీఠం స్థాపనకు మంత్రివర్గంలో కమిటీ ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేఖరి)

మంత్రివర్గం, జూన్ 11

పూర్వాశ్రమంలో లోకేగారి పెద్ద రామన్నఅని వ్యవహరింపబడ్డ శ్రీరామానందేంద్ర సరస్వతిస్వామి తాము పునరుద్ధరించిన, శీలేశ్వర సిద్ధేశ్వరాలయ ప్రాంగణంలో ఒక శంకర విద్యాపీఠాన్ని స్థాపించి, వేదవేదాంగ శిక్షణ గరపవానికి ఉండే అవకాశాన్ని పరిశీలించేందుకు స్థానిక ప్రముఖులను సమావేశపరిచారు.

ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు తమఉద్దేశ్యాన్ని బలపరుస్తూ ఉపన్యసించారు.

ఈ గ్రామంలో పద్దేశ్‌ముఖ్ శ్రీ రాజా వెంకట ముత్యంరావు, స్థాపించిన వేదవేదాంగ పాఠశాల, నిధి ఒకటి ఉన్నది. కీ. శే. మహావాది విస్సయ్య కూడా వేద పాఠశాలకొరకు మరొనిధిని ఏర్పాటు చేసియున్నారు. శీలేశ్వర అలయపు నిధి మరొకటి కూడా ఉన్నది. ఈ మూడు నిధులను ఒకచోటికి చేరిస్తే సుమారు 20 వేల రూపాయల రోకడ్డం మూలధనంగా లభిస్తుందని, దీని నుండి దొరికే వడ్డీ ఇతర ధర్మాభిమానుల విరాళాలద్వారా శంకర విద్యాపీఠం పేర వేదవేదాంగాలను నేర్పించేందుకు ఒక కేంద్రసంస్థనెలకొల్పాలని సభవారు అభిప్రాయ పడ్డారు.

ఈ కార్యాన్ని నిర్వహించేందుకు శ్రీ లోకే కిషన్ కన్వీనర్‌గను, శ్రీ కరిణె పుల్లయ్య కోశాధ్యక్షులు గను, శ్రీ యుతులు వేంకటరాజన్న అవధాని శ్రీ విరల్ రావు వడూత్కర్, శ్రీ ఎం. రాజేశ్వరరావు, అడ్వొకేట్ ప్రభృతుల తోకూడిన ఒక కార్యాత్మక సంఘం ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ రామచంద్రేంద్ర సరస్వతిస్వాములవారు కాశీనుండి, శ్రీ ఆదిశంకరస్వాముల విగ్రహాన్ని తీసికొనివచ్చి త్వరలోనే ప్రతిష్ట చేయనున్నారు.

టర్కీ మంత్రివర్గంలో మరిముగ్గురి రాజీనామా

అంకారా, జూన్ 11 (ఎ. ఎఫ్. పి)

టర్కీ వాణిజ్య, సమాచార, న్యాయ శాఖల మంత్రులు ముగ్గురు నేడు రాజీనామా సమర్పించారు. వీరు తమ రాజీనామా పత్రాలను ప్రధాని ఇనోమాకు సమర్పించారు.

ఈ వారంలో రాజీనామా చేసిన మంత్రుల సంఖ్య వీరితో ఐదుకు పెరిగింది. అయితే వీరి రాజీనామాలను ప్రధాని అంగీకరిస్తారా లేదా అనే విషయంమాత్రం వెంటనే తెలియరాలేదు. ఈ ముగ్గురూ పెసెంట్స్ రిపబ్లికన్ పార్టీ సభ్యులే.

ఏలూరు హౌస్ బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్ల ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, జూన్ 11

ఏలూరు కొఆపరేటివ్ హౌస్‌బిల్డింగు సొసైటీ సర్వ సభ్య సమావేశం నిన్న సొసైటీ బిల్డింగులో జరిగింది. సొసైటీ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ అధ్యక్షత వహించారు.

80–6–1962 తో అంతమయ్యే సంవత్సర కార్య నివేదిక, ఆడిటు రిపోర్టు చదవబడి సభ్యులచే ఆమోదింపబడ్డవి.

ఆరుగురు డైరెక్టర్ల నెన్నుకొనేందుకుగాను తొమ్మిది పేర్లు ప్రపోజు చేయబడ్డాయి.

అందులో ముగ్గురు సొసైటీకి జాకీలు న్నారనిన్ని, డిఫాల్టర్స్‌గా యుండే మెంబర్లు డైరెక్టరు పదవికి అర్హులు కారనిన్ని డిక్లేరుచేస్తూ మిగిలిన ఆరుగురు పక్షగ్రీవంగా ఎన్నికైనట్లుగా అధ్యక్షులు డిక్లేర్ చేశారు.

ఆ ముగ్గురు అందుపై సొమ్ము కట్టుటకు సిద్ధముగా యున్నామనిన్ని, డైరెక్టర్ల ఎన్నిక వాయిదా వేయవలసిన దిగా కోరారు. ఆ కోరికను అధ్యక్షులు ఆమోదించలేదు.

21 మందితో బర్మా విమానం జాడ తెలియని స్థితి

రంగూన్, జూన్ 11 (పి. టి. ఐ)

నిన్న మధ్యాహ్నం నుండి జాడ తెలియకుండా పోయిన బర్మా యూనియన్ ఏర్‌వేస్‌కు చెందిన డకోటా విమానం కొరకు బర్మా వైమానిక దళానికి చెందిన విమానాలు, ఇతర విమానాలు, నేడు అన్వేషణ సాగిస్తున్నాయి.

డకోటా విమానంలో ప్రయాణీకులు, వైమానిక సిబ్బందీ కలసి 21 మంది ఉన్నారు.

డకోటా విమానం నిన్న మధ్యాహ్నం రంగూన్ నుండి మాండలే మీదుగా ఉత్తర బర్మాలోని పుటావ్‌కు బయలు దేరింది.

వాతావరణం అనుకూలంగా లేనందున పుటావ్ విమానాశ్రయంలో దిగడం సాధ్యపడలేదని ఆ విమానం నుండి చివరి సారిగా నిన్న మధ్యాహ్నం సందేశం అందినది. ఆ తర్వాత విమానంతో రేడియో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి

విమానం జాడ గురించి నేటి ఉదయం వరకు ఏవార్తా అందలేదు.

కావేరీ మండలంలో చమురుకై అన్వేషణ

శ్రీ మాలవీయ ప్రకటన

ఎర్నాకుళం, జూన్ 11 (పి.టి.ఐ.)

కొచ్చిన్ కావేరినదీ మండలం ప్రండమాన్ దీవులలోని అన్ని చమురు అన్వేషణ ప్రాంతాలలోను కలిపి అన్వేషణ జరిపటానికి విదేశ చమురు అన్వేషక బృందాలకు అనుమతి ఇవ్వాలని భారత ప్రభుత్వానికి నిఫారసు చేయటానికి మానవ సహజ వాయువుల కమిషన్ వాంఛిస్తున్నదని కేంద్ర గనులు ఇంధనాల శాఖమంత్రి శ్రీ కె.డి. మాలవీయ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ విధమైన సమష్టి పథకంలో ఆ విదేశబృందాలు ఆసక్తి చూపించిన పక్షంలోనే కమిషన్ నిఫారసు చేయిటానికి కోరుతున్నదని ఆయన వివరించారు.

ప్రభుత్వం తీసుకున్న పారిశ్రామిక విధానం తీర్మానానికి లోబడి సమష్టి కార్యక్రమం అమలు జరుపవలసి ఉంటుంది.

ఎర్నాకుళం, మట్టంచేరి, కొచ్చిన్ పురపాలక సంఘాలు, సమష్టిగా ఈ సాయంత్రం ఇచ్చిన పౌరసన్మానానికి శ్రీ మాలవీయ ఉచితరీతి సమాధానం చెబుతూ, ఈ విషయాలనుకూడా వెల్లడించారు.

మిత్రరాజ్యాలకు సమ్మతంగాఉండే నియమాలక్రింద, మధ్య ఆసియా దేశాలకు నూనె, సహజవాయువుల కమిషన్‌కు చెందిన ఒక నిపుణుల బృందాన్ని పంపడానికి కూడా ఒక పథకం పరిశీలనలో ఉన్నదని కూడా శ్రీ మాలవీయ తెలియచేశారు.

గత అయిదు సంవత్సరాలుగా మన దేశంలో మానవెరిశ్రమ కొంత అభివృద్ధి సాధించినట్టు ఆయన పేర్కొన్నారు.

చమురు అన్వేషణ విషయంలో సువ్యవస్థకు తోడుగా కొందరు సాంకేతిక నిపుణులను శిక్షణార్థం సోవియట్ యూనియన్ ఇంకా ఇతర విదేశాలకు కమిషన్ పంపుతున్నది.

ప్రభుత్వం చమురు, సహజవాయువుల కమిషన్ మానవోనం జరిపే అన్వేషణలో ప్రైవేటు రంగం, పబ్లిసదేశాల కంపెనీలు, ఇంకా మన చమురుపరిశ్రమ అభివృద్ధికై ఆసక్తి ప్రదర్శిస్తున్న ఇతర సంస్థల సహకారాన్ని శ్రీ మాలవీయ అర్థించారు.

ఇద్దరు మాజీ మంత్రులకు నేపాల్ పార్లమెంట్ సభ్యత్వం రద్దు

ఖాట్మండు, జూన్ 11 [పి. టి. ఐ]

ఇద్దరు మాజీ ప్రధాన మంత్రులైన శ్రీ టంకా ప్రసాద్ ఆచార్య, డాక్టర్ కె. ఐ. సింగ్‌లను పార్లమెంట్ సభ్యత్వంనుండి నేపాల్ రాజు నుపేంద్ర తొలగించివేశారు.

మాజీ దేశీయాంగ మంత్రి శ్రీ ఉపాధ్యాయను కూడా పార్లమెంటు నుండి నేపాల్ రాజు తొలగించి వేశారు.

ఈ సందర్భంలో వెలువడిన ఒక అధికార ప్రకటనలో, ఈ వ్యక్తులు పార్లమెంటులో ఉండటానికి తమ అశక్తతను వ్యక్తపరచారని, అందులో ఉండటానికి సిద్ధమతిచని వ్యక్తులను అక్కడే ఉంచటం సముచితం కాదని, ఆ కారణాన "వారిసభ్యత్వాల నుండి వారిని విడుదల చేయటం" జరిగిందని వివరించారు.

పి. డబ్ల్యు. డి వర్క్‌షాప్ పనివారి కోర్కెలు

ఈ నెల 18 న అధికారులను మజ్దూర్ సంఘ ప్రతినిధుల చర్చలు

హైదరాబాద్ జూన్ 11 (ఎ.ఎస్.ఎస్)

హైదరాబాద్‌లో పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపుల అధికారులు, వర్క్‌షాప్ మజ్దూర్ సభ ప్రతినిధుల సంయుక్త సమావేశం యిక్కడ 18 వ తేదీనాడు జరుగుతుంది.

వర్క్‌షాపు కార్మికుల కోరికలుయివి: కరువు భత్యమును బేసిక్ వేతనముతో కలపాలి అదనపు కరువు భత్యమును మంజూరు చేయాలి. జీతపు స్కేళ్ళలోని అసక్త తవరలు సవరించాలి. లెంపొరరీ సర్వీసులోని కార్మికులకు తరువాత అయము చేసినపుడు లెంపొరరీ సర్వీసును కూడా అయ పు సర్వీసుతో కలపాలి.

కార్మికులు నిన్నటి దినం ప్రదర్శనం జరిపారు. మజ్దూర్ సంఘం జనరల్ కార్యదర్శి శ్రీ గోవిందాచారి రాష్ట్ర వ్యవసాయ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిని కలుసుకొని కార్మికుల దృక్పథాన్ని వారికి వివరించి చెప్పారు.

రసాయనిక పద్ధతులలో కృత్రిమ ఆహారోత్పత్తి

ప్రపంచ ఆహార మహాసభలో ప్రొఫెసర్ డేనియల్ బోవెట్ సూచన

వాషింగ్టన్, జూన్ 11 (ఎ.ఎఫ్.పి.)

వ్యవసాయరంగం స్థానికోద్యమంగారసాయనిక పరిశ్రమద్వారా ఆహారోత్పత్తి జరగాలని ఇటలీ దేశస్థుడు, వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమానగ్రహీత అయిన ప్రొఫెసర్ డేనియల్ బోవెట్ ప్రపంచ ఆహార సభలో నిన్న చెప్పారు.

మానవునికి అవసరమైన ఆహారంలో చాలాపదార్థాలను రసాయనిక శాస్త్రజ్ఞులు ఇదివరకే సింథెటిక్ పదార్థాల రూపంలో ఉత్పత్తిచేసారని ప్రొఫెసర్ బోవెట్ చెప్పారు.

మార్సైల్స్ సమీపంలోని లాపెరా పరిశోధనాకేంద్రంలో హైడ్రో కార్బన్ల నుండి వ్యవసాయపద్ధతులకంటె తక్కువ ఖర్చుతో ప్రొటైన్లను ఉత్పత్తిచేసిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు.

క్షుద్బాధా నివారణ కార్యక్రమం

ప్రపంచం పసాటికైనా క్షుద్బాధ, ఆర్థికాకల్లల నుంచి విముక్తి పొందగలదా? ఈ సమస్యలు ఎట్లా పరిష్కరించాలి, ఎప్పుడు పరిష్కరించాలి, అనే రెండు అంశాలమీద దీనికి జవాబు ఆధారపడి ఉన్నది.

జూన్ 4 నుంచి వాషింగ్టన్‌లో జరుగుతున్న ప్రపంచ ఆహార మహాసభ ఈ సమస్యపై పరిశీలన జరుపుతున్నది.

కాంగ్రెస్ ప్రారంభ సమావేశంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రసంగిస్తూ ప్రపంచంలో క్షుద్బాధ, దారిద్ర్యాలను నిర్మూలించాలనిఉద్ఘాటించారు. సమితి ఆహార వ్యవసాయసంస్థ (ఎఫ్.ఏ.ఒ.) ఈమహాసభను ఏర్పాటు చేసింది. 1960లో ఈ సంస్థ ప్రారంభించిన అయిదేళ్ళ క్షుద్బాధ విముక్తి ఉద్యమంలో ఈమహాసభముఖ్య ఘట్టం.

జూన్ 4నుంచి 18వరకు జరిగే ఈ సమావేశంలో 105 దేశాలకు చెందిన సుమారు 1200 మంది ఆహార నిపుణులు పాల్గొంటున్నారు. ప్రపంచంలోనికోటాకోట్ల క్షుద్బాధితుల దయనీయ పరిస్థితులను మార్చటానికి అవలంబించవలసిన పద్ధతులను గురించి ఈ సమావేశంలో చర్చలు సాగిస్తున్నారు. భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ మంత్రి ఎస్. కె. పాటిల్, క్షుద్రాను ఆర్థిక విద్యాశాఖలమంత్రి ఎం. భక్తవత్సలం ప్రభృతులు ఈ సమావేశంలో ప్రత్యేక ప్రసంగాలు చేస్తారు. శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ బలవర్ధక ఆహార నిపుణుల శిక్షణ" అనే అంశంపై ప్రసంగిస్తారు.

డాక్టర్ రాధాకృష్ణన్ తమ ప్రసంగంలో, నేటి వర్ధమాన దేశాలలో సాగుతున్న ప్రధానకృషి దారిద్ర్యం క్షుద్బాధ నుంచి విముక్తి సాధించటానికే నన్నారు. ప్రపంచంలో క్షుద్బాధ నివారణకు" ప్రజలలో చైతన్యం కలిగించటానికి ఈ మహాసభ కృషి చేయాలన్నారాయన.

ప్రెసిడెంట్ కెన్నెడీ తన స్వాగతోపన్యాసంలో క్షుద్బాధ విముక్తి ఉద్యమానికి అమెరికా పూర్తి మద్దతు నిస్తుందని హామీ ఇస్తూ ఇట్లా వక్కాణించారు. "ఆకటి బాధను అంతం చేయటానికి ప్రపంచ వ్యాప్తంగా బాధ్యత తీసుకోటానికి మేము సిద్ధంగాఉన్నాము. మాకు అట్టి శక్తి ఉన్నది అందుకు అవకాశాలున్నవి. ప్రపంచం నుంచి ఆకలిని తరిమివేయగల సామర్థ్యం మాకున్నది. కావలసిన దార్ల సంకల్పం ఒక్కటే."

ప్రపంచంలో పలు ప్రాంతాలలో క్షుద్బాధ, ఆర్థికాకలను నివారించే అంతర్జాతీయ కృషిని విస్తృతపరచటం మరింత కట్టుదిట్టం చేయటం ఈకాంగ్రెసు ప్రధాన లక్ష్యం వర్ధమాన దేశాలలో ఆహారోత్పత్తి వినియోగం అభివృద్ధి అయ్యే మార్గాలను ఈ మహాసభ పరిశీలిస్తుంది.

ప్రపంచ ఆహార కాంగ్రెసును అమెరికాలో జరపడానికి అధికారమిచ్చే శాసనం మీద ప్రెసిడెంటు కెన్నెడీ సంతకం చేసిన సందర్భంలో క్షుద్బాధ నిర్మూలనకు అమెరికా ఎల్లప్పుడూ తన అదనపు అహారోత్పత్తులను అందజేస్తూనే ఉన్నదనీ, తమ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచుకోటానికి కృషి చేసే దేశాలకు ఆ విధంగా సహాయపడుతున్నదనీ చెప్పారు. ఆయన ఇంకా ఇట్లా వక్కాణించారు.

"ఐచ్ఛిక సహకారం ద్వారా శాశ్వత ఆర్థిక ప్రగతి సాధ్యమనీ, ఆ విధంగా స్వేచ్ఛా ప్రపంచంలో ప్రతి దేశమూ తనపౌరులకు గౌరవ ప్రదమైన జీవనప్రమాణాన్ని కల్పించగల స్వయం సమృద్ధమైన ఆర్థిక వ్యవస్థను సాధించవచ్చునన్న దృఢ విశ్వాసానికి అమెరికాకాంక్షిత ఆహార కార్యక్రమం అద్భుతమైన ప్రత్యక్ష నిదర్శనం.

అమెరికా 1954 లో అమెరికా కాంగ్రెసు (పార్లమెంటు) వ్యవసాయ వాణిజ్య అభివృద్ధి సహాయ చట్టాన్ని (పబ్లిక్ లా–480) చేసిన నాటి నుంచి ఇప్పటికి 9,000 కోట్ల రూపాయల కిమ్మత్తు చేసే 10 కోట్ల టన్నుల ఆహారాన్ని ప్రపంచంలో వివిధ దేశాలకు సరఫరా చేసింది. ఈ చట్టం క్రిందనే శాంతికి ఆహార కార్యక్రమం నిర్వహించబడుతున్నది.

అమెరికా వర్ధమాన దేశాలకు సరఫరా చేసిన వ్యవసాయ దినుసులు విరాళాల రూపంలో ఇచ్చివేయుటమో లేక స్థానిక ద్రవ్యానికి విక్రయించటమో జరిగింది. ఇట్టి ఏర్పాటు వల్ల క్షుద్బాధను తీర్చటంతోపాటు ఇందువల్ల పొదుపు అయ్యే విదేశీ మారకద్రవ్యాన్ని వర్ధమాన దేశాలలో అర్థికాభివృద్ధి కార్యక్రమాలను పటిష్టంగా అమలు జరుపుకోటానికీ, ఆర్థిక సుస్థిరత సాధించటానికి తోడ్పడింది.

శాంతికి ఆహార కార్యక్రమం భారత దేశం సుమ్మర అభివృద్ధి కార్యక్రమాలలో మునిగి ఉన్నతరుణంలో దానికి అవసరమైన వ్యవసాయ దినుసులను తక్కువ వెలకు సమకూర్చటంలో ప్రముఖ భూమిగ నిర్వహించింది.

జాతీయం చేసిన పాఠ్యపుస్తకాల అమ్మకం

హైదరాబాదు, జూన్ 11

జాతీయం చేసిన పాఠ్యపుస్తకాలు, శాఖా ప్రచురణల పంపిణీ సత్వరంగానూ, సక్రమంగానూ జరగడానికి వీలుగా వీటి అమ్మకపు పని సమితులు ఏర్పడని ప్రాంతాలు, మునిసిపల్ ప్రాంతాలు, బృహత్తర హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను (జంటనగరాలు) లలో ప్రైవేటు "రిజిస్టర్డ్ సంస్థలు"కూడా, పంచాయతీ సమితి ప్రాంతాలలో బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లకూ సమితులులేని పట్టణ ప్రాంతాలలో కాకినాడపబ్లిక్ విద్యాధికారికి అప్పగించబడింది.

కొన్ని సమితి ప్రాంతాలలో బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు తోడుగా ప్రైవేటు పబ్లిషర్లను కూడా నియమించడం జరిగింది. కాబట్టి ప్రజలు, విద్యాసంస్థల అధిపతులు తమకు కావల్సిన జాతీయం చేసిన పాఠ్యపుస్తకాలు ప్రచురణలనిమిత్తం పబ్లిషర్లను సంప్రదించవచ్చని తెలియజేయ బడుతున్నది.

పబ్లిషర్లు ప్రచురణలను మార్కుచేసిన ధర (స్థానిక పన్నులు అదనం) కే విక్రయించాలి. అధిక ధర వెల్లించ వద్దని (ప్రజలకు హెచ్చరిక. వేయబడుతున్నది.

అసభ్య ప్రవర్తన నేరంపై ఇద్దరు రిక్షావాళ్ళకు శిక్ష

హైదరాబాద్, జూన్ 11 (ఎ.ఎస్.ఎస్.)

మల్లేపల్లి వద్దనున్న శాజ్‌మహాల్ టాకీస్ సమీపంలో యిద్దరు రిక్షావాళ్ళు ఆడపిల్లలను వెంబడించి బాధించిన నేరానికి, 7వ నిటి మెజిస్ట్రేటు శ్రీ జమాలుద్దీన్, నిన్నటిదినం వారికి కారాదండములు శైలుశిక్ష విధించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ లిపన్‌కుమార్, ముద్దాయిలు యిద్దరిపైన ఛార్జిషీటు దాఖలు చేశారు.

సంయుక్త సెలక్ట్ కమిటీ సమావేశం

హైదరాబాదు, జూన్ 11

1962 ఆంధ్రప్రదేశ్ కౌలు దారి బిల్లుకు సంబంధించిని సంయుక్త సెలక్ట్ కమిటీ మరుసటి సమావేశం 1963 జూన్ 25వ తేదీ మంగళవారం సాయంత్రం 3 గంటలకు హైదరాబాదు శాసనసభా భవనంలోని కమిటి గదిలో జరుగుతుంది. ఆ మర్నాడుకూడా ఈ కమిటీ సమావేశమవుతుంది.

కవిరాజ మోహన్‌కు విజయవాడలో కనకాభిషేకం

(ఆంధ్రభూమి విలేఖరి)

ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కవిరాజమోహన్‌ను మొన్న సాయంత్రం స్థానిక ఫిల్మ్ వాణిజ్యమండలి కార్యాలయ భవనంలో ఘనంగా సన్మానించారు.

డాక్టర్ మోహన్ ఆంధ్ర ఆయుర్వేద బోర్డుకు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఈ ఉత్సవం ఏర్పాటైంది.

ఈ సందర్భంలో జరిగిన సభను పార్లమెంటు సభ్యులు, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ప్రారంభం చేశారు. సభకు శ్రీ శ్లిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. సభకు విజయవాడ ప్రముఖులు శ్రీయుతులు మరుపిళ్ళ చిట్టి, అయ్యంకి వెంకట రమణయ్య, మల్లెల శ్రీరామమూర్తి, ఆచంట జానకిరామ్, కె.బి.యన్. అవధానులు, సంబురి అనుమంతరావు, తిరిపురపు కోటేశ్వరరావు, సురక కనకారావు, ఇవటూరి కోటేశ్వరరావు మొదలైనవారు, రాష్ట్రవ్యాప్తముగా అనేక మంది ప్రముఖ విద్వద్వైద్యులు పండితులు,అభిమానులు ఆరువందల మందికి పైగా దయచేశారు.

పండితులు పదనంచేసిన పిమ్మట సభా ప్రారంభకులు తమ సంభాషణలో ఆయుర్వేద వైద్యుల రక్షణకు శ్రీ మోహన్ జరిపిన కృషి వివరించి, అభినందించారు. పూజ్యశ్రీ లక్ష్మీపతి ప్రధాన అనుచరులుగా రాష్ట్రమంతటా పర్యటించి పదివేలకు పైగా వైద్యులను సంఘటిత పరచి పటిష్టమైన మహాసంస్థగా ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలిని, ప్రముఖ ఆయుర్వేద నాయకుడుగా గణతికెక్కాడనీ. ముస్సుందు కూడా వారు వారు ఆయుర్వేదాభివృద్ధికి కృషి చేయగలరని ఆశిస్తున్నానని అన్నారు. అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సంభాషణలో నలభైఐదేండ్ల ఆయుర్వేదోద్యమ చరిత్రలో యిట్టి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే కార్యదర్శిని నేడు చూడగలుగుచున్నామని శ్రీ మోహన్‌ను అభినందించారు.

పిమ్మట వేదాశీస్సుల మధ్య వైభవంగా కనకాభిషేకం జరిగింది.

సభకు హాజరైన ప్రముఖులు శ్రీ మోహన్ 51 సంవత్సరములవయస్సును పురస్కరించుకొని 51 జతల నూతన వస్త్రములు బహూకరించారు. సభకు వచ్చిన వారందరు సన్మానితులనుపుష్పమాలాలంకృతులను చేసి కానుకలు సమర్పించారు.

శ్రీ అవనిగడ్డ నాగభూషణం సభా పరిచయం చేసిన పిమ్మట డాక్టర్ పల్లూరు సుబ్బారావు ప్రసంగిస్తూ ఆయుర్వేద చికిత్సా పద్ధతులు నిర్మాణాత్మకముగా నిర్వహించుటకు కృషి చేయుటయే గాక, వైజ్ఞానికముగా ఆయుర్వేద సాహిత్యమును ప్రచురించి దేశానికి ఎంతో మేలు చేయుచున్నారని శ్రీ మోహన్‌ను అభినందించారు.

శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య శ్రీ మోహన్ దక్షత అపూర్వమైనదని అభినందించారు. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి మాట్లాడుచు శ్రీ లక్ష్మీపతి గారి పదచ్ఛాయలలో గ్రామ వైద్యుల సేవ ఆరోగ్య పథకము శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకుల నిర్వహణ ప్రశంసించి అభినందించారు.

వివిధ ఉద్యమములకు చెందిన ప్రముఖులు సంభాషించిన పిమ్మట సన్మానితులు శ్రీ మోహన్ తమకు జరిగినసన్మానమునకుకృతజ్ఞతలెలియజేసి రాష్ట్రంలో ఆయుర్వేదాభివృద్ధికి గలుగుచున్న సవరోధములను సంక్షిప్తముగావి వరించి సంక్షిప్తభావన స్నేహసద్భావములు ఎంతో అవసరమని విజ్ఞప్తి చేశారు.

రానున్న సెప్టెంబరుసెలలో తెనాలిలో గల శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులమునందు గురుకుల వార్షిక సభ శ్రీ మోహన్ 52 వ జన్మదినోత్సవ సందర్భంలో సన్మానసమారోహోత్సవం చికిత్సాలయ స్థాపన–వీని గురించి శ్రీయంతులు పుల్లాపంతుల గనరయ్య పంతులు రమేష్‌బాబు తెలియజేశారు.

సన్మాన సంఘం తరపున శ్రీయుతులు పిళా అప్పల నరసయ్య ప్రాభృదు అవనిగడ్డి గోవిందరాజులు ప్రసాద్ మొదలైన వారిని కార్య నిర్వహణకు తోడ్పడ వారిని అభినందించి వందన సమర్పణ చేశారు.

దక్షిణవియత్నామ్‌లో మతస్వేచ్ఛకై ఉద్యమం:

సైగాన్ నగరవీధిలో మేనికి నిప్పంటించుకొని బౌద్ధభిక్షువు ఆత్మాహుతి

సైగాన్, జూన్ 11 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం అనుసరిస్తున్న మత విషయాల విధానానికి నిరసనగా బౌద్ధభిక్షువు ఒకరు నగరవీధిలో ట్రోలు పోసుకుని నిప్పు అంటించుకుని ఆత్మహత్యకు ఒడిగట్టిన హృదయ విదారక సంఘటన నేడు ఇక్కడ సంభవించింది.

ప్రభుత్వ విధానానికి నిరసనగా ప్రదర్శన జరుపున్న వందలాది బౌద్ధ భిక్షువు భిక్షువుల సమక్షంలో ఈ ఆత్మహత్య జరిగింది.

కాంబోడియా రాయబార కార్యాలయం ఎదుట ఈ సంఘటన సంభవించింది ఏమి జరుగుతున్నదో అధికారులు తెలుసుకోవడానికి కూడా వ్యవధిలేకపోయింది.

అగ్ని జ్వాలలకు ఆహుతి అయిన ఈ బౌద్ధ భిక్షువు మృత శరీరాన్ని బౌద్ధ సన్యాస సన్యాసినివాసులునగర వీధులలో ఊరేగించుకుంటూ దేవాలయానికి తీసుకొని వెళ్

భూమండలాన్ని జీవన యోగ్యమైన ప్రదేశంగా మార్చాలి: న్యూయార్క్ విందులో రాష్ట్రపతి ఉద్బోధ

న్యూయార్క్, జూన్ 11 (పి టి ఐ)

భూమండలాన్ని జీవితయోగ్యమైన ప్రదేశంగా మార్చడానికి ప్రపంచ ప్రజలంతా వర్ణ ధైర్యతలకు అతీతులు కావాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్నరాత్రి ఉద్బోధించారు.

న్యూయార్క్‌లోని వాల్డోర్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో మాట్లాడుతూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు

మానవజాతి మారాలంటే, జీవన యోగ్యంగా ప్రపంచం రూపొందాలంటే సంకుచిత వర్గాధిపత్యతలను అధిగమించి కేంద్రీకృతమైన ఏకైక ప్రాపంచిక వంస్థపట్ల ఈ విధేయతలను మలచుకోవడానికి మానవజాతి అంకితం కావాలి. అదే నేడు అవసరము" అమెరికా దూర ప్రాచ్య వాణిజ్య పారిశ్రామిక మండలి భారత వాణిజ్య మండలి, ఆసియా సమితి సమష్టిగా ఈ విందు ఏర్పాటు చేశారు.

ఆసియా సమితి అధ్యక్షులు శ్రీ జాన్ డి. రాక్ ఫెల్లర్ స్వాగతం చెపుతూ, మేధ, హృదయ వైశాల్యం రెండూ మూర్తీభవించిన వ్యక్తి అని ప్రపంచ ప్రజల మధ్య సామరస్య సాధనకే యావజ్జీవితమూ అంకితం చేసిన మహనీయుడని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను ప్రస్తుతించారు.

ఆసియా సమితి ధర్మకర్త సుప్రసిద్ధ గాయకి అయిన కుమారి లీలియన్ అండర్సన్ తన గాన సుధామృతంతో అతిథులను అలరించారు.

కుమారి అండర్సన్ పాటనిని "రమ్యమైన నగరా"స్థాపనకు అనైక్యత వ్యతిరేకత, అసూయ, అనుమానాలను అవరోధంగా నియమిస్తున్నాయని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

ఆర్థిక రాజకీయాలు ప్రజలను విభజించవచ్చు కానీ సాహిత్యం కళ సమైక్యతకు దారి తీస్తాయని ఆయన అన్నారు.

వైజ్ఞానిక సాంకేతిక రంగాలలో ప్రపంచం సాధించిన అభివృద్ధి వల్ల మానవజాతి సర్వనాశనమయే ప్రమాదం హెచ్చినదని ఆయన అన్నారు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల ప్రజలను వారి సంస్కృతినీ కూడా ఇవి సమైక్యం చేయగలిగినవని ఆయన అన్నారు.

అన్ని మతాలలోని వాటిని సంస్కృతినీ అర్థం చేసుకొని ఆమోదించగల సంప్రదాయాన్ని మూడువేల సంవత్సరాలలో భారతదేశం పెంపొందించుకున్నదని అన్నారు. వివిధ మతాలు, సంస్కృతులు, భాషలు, అలవాట్లు గల 45 కోట్లమంది ప్రజలు నేడు భారత దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థలో కలిసినట్టుగా జీవిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ సంప్రదాయం వేళ్ళు పాతుకుపోవటం వల్లనే భారతదేశంలో వివిధ మతస్థులు శాంతియుత వాతావరణంలో కలిసికట్టుగా జీవించ గలుగుతున్నారని ఆయన అన్నారు. మత విశ్వాసాలలో అవాంతరాలలో రాజకీయ కారణాలు ప్రవేశించినప్పుడు ఇబ్బందులు ఆరంభమవుతాయని ఆయన అన్నారు.

దారిద్ర్యాన్ని నిర్మూలించి 45 కోట్ల మంది ప్రజానీకానికి ఆహారం వస్త్రం సమకూర్చడమే నేటి భారతదేశ ప్రధాన సమస్యని ఆయన అన్నారు. ఇది చాలా పెద్ద సమస్య అయినప్పటికీ దీనిని పరిష్కరించడానికి ఇండియా శక్తివంతంగా కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. ఈ కృషిలో అమెరికాతో సహా పెక్కు దేశాల నుండి ఇండియాకు సహాయం అందినదని అయితే దీనిలో 75 శాతం దేశంలో వనరులను సమీకరించుకోవడం జరిగినదని, విదేశాలనుండి 25 శాతం మాత్రమే స్వీకరించడం జరిగిందనీ ఆయన పేర్కొన్నారు.

భారతదేశం అభిమానానికి, సహజ సిద్ధాభిప్రాయాలకువిరుద్ధంగా తనరక్షణ జలాన్ని రెట్టింపు చేసుకోవలసిన అవసరం ఏర్పడినదనీ ఆయన అన్నారు. బలమైన రాజ్యాల భద్రతకు సమితి వంటి సంస్థ హామీ ఇస్తే తమ ప్రయోజనాలకు ప్రజల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు.

అన్ని దేశాల భద్రతా కర్తవ్యాన్ని ఐక్యరాజ్య సమితికానీ, లేక యావత్ కేంద్రీకృత సంస్థకానీ స్వీకరించే పక్షంలో మాసార్వ భౌమాధికారాన్ని కొంతమేరకు దానికి సహాయం చేయడానికి వీలైనంత నిర్ద్రం కాగల"మని రాష్ట్రపతి అన్నారు

అటువంటి సంస్థ కాని పక్షంలోను భరత సమైక్యత, స్వాతంత్ర్యాల విషయం మేమే చూసుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు.

భారతదేశం తన రక్షణ వ్యవస్థను రెట్టింపు చేసుకోవడానికి ప్రజలు ఆమోదంతో భారీయెత్తున పన్నులు విధించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఎ.పి. విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు: ప్రపంచ శాంతి స్థాపనోద్యమంలో ప్రతిదేశం "తన పౌరుగుదేశాన్ని అర్థం చేసుకోవాలని" రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధించారు.

"మీ పొరుగువాడు మీ సోదరుడు" అని అన్నారు డాక్టర్ రాధాకృష్ణన్. మనమంతా ఈ ప్రపంచ పౌరులము ఈవరణ సూచన, సిహెచ్. పీతాంబరా

నాటోపై ప్రొఫూమో ప్రభావం

(1 వ పేజీ తరువాయి)

వారులు భావిస్తున్నారు.

అధికారులెవరూ బాహాటంగా ఈ సమస్యపై వ్యాఖ్యానం చేయడంలేదు.

ఈ వ్యవహారాల వల్ల తలెత్తినచిక్కుల దృష్ట్యా మాక్మిలన్ పట్ల సానుభూతి మాత్రం ఇక్కడివర్గాలలో వ్యక్తమౌతున్నది.

సమగ్ర విచారణవల్ల తేలేవిషయాలను మాక్మిలన్ బహిరంగ పరచకపోయినప్పటికీ అమెరికా తదితర మిత్రదేశాలకు మాత్రం తెలియజేయవచ్చు.

నిన్న ఇక్కడ వివిధ స్థాయిల అధికార వర్గాల చర్చలలో ప్రొఫూమో వ్యవహారం పై తర్జన భర్జనలు జరిగాయి.

అలియాబాద్‌లో నూనె రైసు మిలుల తరలింపునకు ఆందోళన

హైదరాబాదు జూన్ 11

అలియాబాద్‌లోని జనసమర్థంగల ఇరుకు ప్రాంతాలలో ఆయిల్ మిల్స్ రైస్ మిల్సును నిర్మించి రాత్రింబవళ్లు నడుపుతూ. విద్యార్థుల చదువుకు అంతరాయాన్ని ప్రజలకు ఆసౌకర్యాన్ని అనారోగ్యాన్ని కలుగ జేస్తున్నారంటూ రెండువందల సంతకాలతో కూడిన స్థానిక ప్రజల మెమోరాండం వర్తులను ముఖ్యమంత్రికి ఆరోగ్యశాఖ మంత్రికి పోలీసు కమిషనర్, కార్పొరేషన్ కమిషనర్‌లకు అలియాబాదు పౌరసమితి తరపున సమర్పించారు.

భావికార్య క్రమమును రూపొందించడానికై అడ్వకేట్ గురునాథ్ ప్రసాద్ నాయ్డు అధ్యక్షుడుగా ఒక కమిటీ ఏర్పాటు చేశారు.

విజయవాడ ఆస్పత్రిలో కలరా కేసులు

విశాఖపట్నం, జూన్, 11 (పి.టి.ఐ)

విశాఖపట్నం సివిల్ ఆస్పత్రిలో మూడురోజుల క్రిందట ఇద్దరు కలరా రోగులను చేర్పించారు. ఇందులో మాదిరెడ్డి పల్లి గ్రామంలోనుండి వచ్చిన రోగి పరిస్థితి ముందు ప్రమాదకరంగా ఉన్నా ఇప్పుడు నెమ్మదిగా కోలుకుంటున్నాడని, అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి. వి. సుభాన్ తెలియజేశారు.

ఈ వ్యాధి నిర్మూలనకు తగిన ప్రయత్నాలు జరపాలని ప్రజారోగ్యశాఖ అధికారులను అభ్యర్థించటం జరిగింది.

స్థానిక వ్యాయామ శ్రీ కె. రామారావు పురపాలకసంఘ సభ్యుడు శ్రీ మార్గం విశ్వనాథం, డాక్టర్ సుభాన్‌తో కలిసి ఆస్పత్రిలోని రోగుల వార్డులను సందర్శించారు.

ఆస్పత్రికి విద్యుచ్ఛక్తి సరఫరా లేనందున ముఖ్యంగా రాత్రి సమయాలలో రోగులు పెక్కు యిబ్బందులకు లోనవుతున్నందున సత్వరం విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు జరగాలని కోరటమైనది.

ఆకాశవాణి
గురువారం
13-6-1963

హైదరాబాద్ ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6–30* సుప్రభాత కార్యక్రమ వివరణ 6–45 భక్తిరంజని 6–55 సూక్తి ముక్తావళి 7–00 తెలుగులో వార్తలు 7–15 ప్రస్తుతాంశం 7–20 హిందుస్థానీ సంగీత శిక్షణ: దేశభక్తి పాటలు 7–30 ఆర్. జానకి దేవి: గీతావళి 7–45 మధురమణి అయ్యర్ 8–00 ఆంగ్లమున వార్తలు 8–15 విజయవాడ వలె 9–00* ప్రసార సమాప్తి.

మ॥ 12–30 కార్మికుల కార్యక్రమం 1–00 స్త్రీలకు (ఉర్దూ) 1–30 లలిత సంగీత: ఆర్. సరోజిని ఘంటసాల 1–40 హిందీలో వార్తలు 1–50 తెలుగులో వార్తలు 2–00 హైదరాబాద్ బి వలె 2–10 ఉర్దూలో వార్తలు 2–20 హైదరాబాద్ బి వలె 2–30* ప్రసారసమాప్తి.

సా॥ 6–00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ 6–05 ప్రాంతీయవార్తలు 6–20 చమాల్ పహాల్ ఉర్దూలో కార్యక్రమం 7–00 తెలుగులో వార్తలు 7–15 మరాఠీ శ్రోతలకు 7–30 హైదరాబాద్ బి వలె 7–45 రాగం, తానం పల్లవి (మద్రాస్ నుండి రికార్డు) 8–40 విరామ సంగీతం 8–45 భీమ్‌సేన్ జోషీ: అబీర్ ఖాన్ 9–00 ఆంగ్లమున వార్తలు 9–15 ఉర్దూలో వార్తలు 9–30 వాటికి సరిహద్దు లేదు డాక్యుమెంటరీ రూపకం (రెడ్ క్రాస్ పై) 10–00 అఖిల భారత రూపక కార్యక్రమము భారత నాటక రంగం (విజయవాడ నుండి రికార్డు) 10–35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన

హైదరాబాద్ బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6–30* హైదరాబాద్ ఎ వలె 7–45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8–00 హైదరాబాద్ ఎ వలె 9–00* ప్రసార సమాప్తి.

మ॥ 12–30 హైదరాబాద్ ఎ వలె 1–00 సిహెచ్. పీతాంబరాచారి 1–30 హైదరాబాద్ ఎ వలె 2–00 వాతావరణ సూచన, సిహెచ్. పీతాంబరాచారి 2–30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6–00* హైదరాబాద్ ఎ వలె 6–20 గ్రామస్థుల కార్యక్రమము 7–00 తెలుగులో వార్తలు 7–15 గ్రామస్థుల కార్యక్రమము 7–30 దైవము–మానుషము విదేశానందుని సందేశం ప్రసంగం శిష్టా సుబ్బారావు 7–45 హైదరాబాద్ ఎ వలె 9–30 హైదరాబాద్ ఎ వలె 10–35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6–30 శుభోదయం 6–35 ప్రసార విశేషాలు 6–45 భక్తిరంజని: 6–55 సూక్తి ముక్తావళి 7–00 తెలుగులో వార్తలు 7–15 నేటి విశేషం 7–20 చతురంగం కదంబకార్యక్రమము 7–30 చిలకలూడి వెంకటేశ్వర శర్మ 8–00 ఆంగ్లమున వార్తలు 8–15 దేశభక్తి గేయాలు 8–30 కె.కణ్ణన్: వేణువు 9–00 ప్రసార సమాప్తి.

మ॥ 12–30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రికార్డు) 1–00 కె. కణ్ణన్: వేణువు 1–30 భారత దేశం: చైనా భూతం రూపకం 1–40 హిందీలో వార్తలు 1–50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

స్థానిక ప్రకటనలు 6–05 ప్రాంతీయ వార్తలు 6–20 గ్రామస్థుల కార్యక్రమం 7–00 తెలుగులో వార్తలు 7–15 గ్రామస్థుల కార్యక్రమము 7–30 ప్రసంగము (హైదరాబాద్ నుండి రికార్డు) 7–45 రాగం, తానం పల్లవి (మద్రాస్ నుండి రికార్డు) 8–40 లలిత సంగీతం 9–00 ఆంగ్లములో వార్తలు 9–30 అఖిల భారత రూపక కార్యక్రమము (హైదరాబాద్ నుండి రికార్డు) 10–00 భారతనాటకరంగం రూపకం 10–35* వాతావరణసూచన, ప్రసార సమాప్తి జనగణమన.

పి.యస్.పి. అధ్యక్ష, కార్యదర్శులుగా జోషీ, భాసిన్ ఎన్నిక

భోపాల్ జూన్ 11 (పి.టి.ఐ.)

అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షులుగా శ్రీ యస్.యం. జోషీ ప్రధాన కార్యదర్శిగా శ్రీ ప్రేమ్‌భాసిన్ ఎన్నికయ్యారు

ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభలో వోటింగు ద్వారా అధ్యక్షుని ఎన్నిక జరిగింది. పార్టీ అధ్యక్ష పదవికి లోకసభలోనిపి.యస్.పి.పక్ష ఉపనాయకుడు శ్రీ హెచ్.వి. కామత్ కూడా పోటీ చేశారు. శ్రీ యస్.యం.జోషీకి 288 వోట్లురాగా శ్రీ కామత్‌కు 84 ఓట్లు మాత్రమే వచ్చాయి. నాలుగు వోట్లు చెల్లనివి.

శ్రీ భాసిన్ పోటీలేకుండా ఎన్నికయ్యారు. ఉత్తరప్రదేశ్ పార్టీ నాయకుడు శ్రీ త్రిలోక్‌సింగ్ పేరు ప్రతిపాదించినప్పటికీ పోటీ నుండి ఆయన ఉపసంహరించుకున్నారు.

జాతీయ కార్యవర్గానికి 28 సభ్యుల ఎన్నిక కూడా వోటింగ్ ద్వారానే జరిగింది. ఈ 28 స్థానాలను 39 మంది పోటీ చేసారు.

శ్రీ జోషి విజ్ఞప్తి

జాతీయ మహాసభలో గైకొన్న నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి నిధి లెల్లరూ "బాధ్యతలను స్వీకరించడానికి" ఆయత్తం కావాలని శ్రీ జోషి విజ్ఞప్తి చేసారు.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో "పోరాటం గురించి మాట్లాడేటప్పుడు దేశద్రోహులమనే నిందకూడా భరించ వలసి రావచ్చు. కానీ మనం ఇప్పుడు ఏర్పరచుకున్న మార్గాన్నే అంటిపెట్టుకొని ఉండాలి" అని ఆయన అన్నారు.

వోటింగ్ ద్వారా అధ్యక్ష ఎన్నిక జరగడంతో పార్టీ చరిత్రలో ఇప్పుడు నూతన అధ్యాయం ఆరంభమైనదనీ, స్వీకరించవలసిన బాధ్యతలను పూర్తిగా అవగాహన చేసుకొన్నానని ఆయన అన్నారు. తాను ఒక సైనికుడనే కాని లోగడ అధ్యక్షునివలె యోధుడను కాననీ ఆయన ఇదే సమయంలో సభ్యులకు గుర్తుచేశారు. సైనికుని విధులను నిర్వర్తిస్తానని" పోరు మధ్యలో మిమ్ముల వదలిరాను"అని సభకు ఆయన హామీ ఇచ్చారు.

సహచరులు కోరినప్పటికీ కార్యవర్గ సభ్యుని బాధ్యతలను స్వీకరించడానికి శ్రీ మేహతా తిరస్కరించిన విషయాన్ని ప్రస్తావిస్తూ యావన్మందికి ఇది గుణపాఠంగా ఉండాలి అని ఆయన అన్నారు. "మన విశ్వాసాలకే మనం కట్టుబడి ఉండాలి" అని ఆయన అన్నారు.

ఆర్థిక పరిస్థితిపై తీర్మానం

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. జి. గోరె సమర్పించిన నివేదికపైన ఆర్థిక పరిస్థితిపైన తీర్మానం ఆమోదించే నిమిత్తం జాతీయ మహాసభ గతరాత్రి సమావేశమైనది.

ప్రధాన కార్యదర్శి నివేదికను చర్చించ కుండనే ఆమోదించడానికి సభ్యులు అంగీకరించారు. కానీ ఆర్థిక పరిస్థితిపై తీరానాన్ని సవరణలతో సహా కార్యవర్గానికి నివేదించారు.

త్రివిధ బలాలకు జోహార్లు

స్వాతంత్ర్య సముపార్జనా సంతరం భారతదేశ పరిరక్షణకు నిలచిన త్రివిధ బలాలకు ప్రజాసోషలిస్టుపార్టీ జోహార్లు సమర్పించింది.

మెహతా తిరస్కృతి

పెక్కుమంది ప్రతినిధులు అభ్యర్థించినప్పటికీ, పార్టీ నాయకునిగా కొనసాగడానికి శ్రీ అశోక్ మెహతా తిరస్కరించారు.

జాతీయ కార్యవర్గ సభ్యుని బాధ్యతలనైనా స్వీకరించవలసినదని ప్రతినిధులు కోరగా శ్రీ మెహతా దానిని కుడా తిరస్కరించారు. ప్రతినిధులు పలుసార్లుఅభ్యర్థించిన అనంతరం ఆయన ఇలా అన్నారు.

"ఈ మహాసభలో మీరు గైకొన్న నిర్ణయాలు ఈ మూడు రోజుల చర్చల ఫలితం కాదు గత 15 నెలలకృషి ఫలితం ఎవరైతే తాను నిర్వర్తించవలసినపాత్రను గ్రహిస్తారో వారే ఇతరులకు మార్గం చూపగలరు. అందువల్ల నే నాయకత్వం నుండి వైదొలగవలసిన అవసరం ఏర్పడింది.

ఈ పార్టీకి చేయగలిగినంత లోగడ చేశానని, ఇక ఇప్పుడు నాయకత్వ బాధ్యతలను స్వీకరించలేనని. ఎవరినైనా అనుసరించడం మాత్రమే చేయగలనని శ్రీ మెహతా అన్నారు.

మహాసభ సమాప్తి

చైనా దురాక్రమణ, రాజకీయ పరిస్థితి, సోషలిస్టుపార్టీల సమైక్యతలపై తీర్మానాలను ఆమోదించిన అనంతరం ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ మహాసభ గత రాత్రితో సమాప్తమయింది,

కార్యవర్గం ఎన్నికపై సమావేశం పొడిగించారు.

పార్టీ అధ్యక్షుని ఎన్నికకు పోటీ జరగడం ఇదే ప్రథమం.

రష్యాలో కైరో, జకార్తా సేనాధికారుల మంతనాలు

మాస్కో, జూన్ 11 (ఎ.పి.)

ఇండోనీషియా, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు చెందిన అగ్రశ్రేణి సైనికాధికారులు నిన్న సోవియట్ రక్షణమంత్రి రోడియన్ మాలినోవ్‌స్కీతో సమావేశమయ్యారు.

వీరు యు.ఎ.ఆర్. రక్షణ మంత్రి నూర్దిన్ హాకీమ్ అమీర్ ఇండోనీషియా పౌరాధికారి రియల్ అడ్మిరల్ మార్టాడి నాటో సంభాషణల వివరాలు ప్రకటించలేదు.

రోదసీ కన్న భూమి పట్ల ఇతోధిక ఆసక్తి నేడు అవసరం

అంతర్జాతీయ కార్మిక సభలో సింహళం ప్రతినిధి విజ్ఞప్తి

జెనీవా, జూన్ 11 (రాయిటర్)

రోదసీ విజయం సాధనకు యత్నించడంకంటే భూమిపై మానవుల స్థితిగతులను మెరుగు పరచడానికై నిధులను వ్యయం చేయడం ఉత్తమమని సింహళ పబ్లిక్ వర్క్స్ మంత్రి సింవర్దన అంతర్జాతీయ కార్మిక మహాసభలో అన్నారు.

పెక్కు దేశాలు నేడు బడ్జట్‌లలో రోదసీ ప్రయోగాలకై లెక్కించడానికే వీలున్నంత పెద్దమొత్తాలను కేటాయిస్తున్నారని ఆయన అన్నారు.

మనం జీవిస్తున్న ఈ భూలోకంలో పరిస్థితులను మెరుగు పరచుకోటానికి సాధన సంపత్తి యావత్తూ కేంద్రీకరించవలసిన అవశ్యకత ఉన్నదని ఆయన అన్నారు.

"నేడు ఒక్కగింజ పండే చోట రెండు గింజలు పండించగలిగితే, ఒకరికి పని దొరికినచోట మరికొందరికి జీవనోపాధి కల్పించగోరితే, అర్థనగ్నంగా, నగ్నంగా జీవిస్తున్నవారికి వస్త్రాలు అరుదయిన ఆకాశంక్రింద నిద్రించేవారికి ఆశ్రయాలను సమకూర్చగలిగితే, ఒక మానవుని చంద్రమండలానికి పంపడంకంటె మానవజాతికి మరేం మేలు చేసినవారం కాగలము అని ఆయన అన్నారు.

గయానాలో ప్రభుత్వానికి అనుకూలంగా 15 వేల మంది ప్రదర్శనలు

జార్జిటౌన్, జూన్ 11. (పి. టి ఐ)

పార్లమెంటు ఎదుట ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరుపుతున్న గుంపులను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

గవర్నర్ నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రదర్శకులు పార్లమెంటు, ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకులు తదితర వాణిజ్య సంస్థల ముందు ప్రదర్శనలు జరిపారు. పోలీసులు విసిరిన బాష్పవాయువు బాంబులలో పేలక వాటిని ప్రదర్శకులు తిరిగి పోలీసులపైన విసిరి వేసారు.

ప్రభుత్వ అనుకూల ప్రదర్శనలు

ప్రధాని జగన్ పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందిన వ్యవసాయ కూలీ సంఘాల 15 వేల మంది సభ్యులు ప్రభుత్వానికి అనుకూలంగా ప్రదర్శనలు జరిపారు.

ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ వికారాబాద్ పర్యటన

వికారాబాద్, జూన్ 11

రాష్ట్ర ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ గులామ్ అలీ ఈనెల పదవ తేదీ నుండి తొమ్మిదో తేదీవరకు వికారాబాద్‌లో పర్యటించి, పూడూరు గ్రామ పంచాయతీలోని మలేరియా నిర్మూలక కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.

వికారాబాద్ పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ ముద్దా వీరమల్లప్ప, అనంతగిరి ఋషిచికిత్సాలయం సూపరింటెండెంట్ డాక్టర్ ఉమాపతిరావు, బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్ శ్రీ టి. రామరెడ్డి జిల్లా డివ్యూటీ వైద్యాధికారి డాక్టర్ ఎం. హనీఫ్ వికారాబాద్ పురపాలక సంఘం సభ్యుడు శ్రీ మార్గం విశ్వనాథం, ప్రజారోగ్య శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ శ్రీ ఎ. కృపారావు, డాక్టర్ సయ్యద్ కుర్షీద్, అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి. ఎ. సుభాన్, అనంతగిరి డాక్ బంగళాలో డైరెక్టర్‌ను కలిసి చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ గ్రామ ప్రాంతాలన్నిటినీ కలుపుకుని, అంతటా మలేరియా నిర్మూలన అమలుజరపటంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక నూతన పథకాలను అలంకరించింది. ఈ వ్యాధి నిర్మూలనకుపూనుకుంటున్నదని డాక్టర్ గులాం అలీ వివరించారు.

పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సిబ్బంది గృహాల నిమిత్తం ప్రభుత్వం అదనంగా నిధులను మంజూరు చేయటానికి సిఫారసు చేయవలసిందిగా శ్రీ ముద్దా వీరమల్లప్ప డైరెక్టర్‌ను అభ్యర్థించారు. డాక్టర్ గులాం అలీ ఈ విషయంలో సిఫారసు చేయగలనని హామీ ఇచ్చారు.

సమావేశంలో ఇంకా అనేక ప్రధాన అంశాలను గురించి కూడా చర్చించటం జరిగింది.

నాగపూర్ వద్ద జంట రైలుమార్గం నిర్మాణం

కలకత్తా జూన్ 10 [పి టి ఐ]

తిలాయి రూర్కెల మధ్య అభివృద్ధి చెందుతున్న రాబోయే పారిశ్రామిక ఆగ్నేయ రైల్వేలో నాగపూర్ వద్ద దుర్గా టిల మధ్య జంటరైలు మార్గము నిర్మాణం జరుగుతున్నట్లు నేడు యిక్కడ అధికారులు తెలిపారు హౌరా-దుర్గ్ మధ్య యిదివరకే జంటరైలుమార్గంవుంది

రైల్వేశాఖ యీకార్య నిర్వహణకు 1487 లక్షలు మంజూరు చేసింది ఈ మొత్తంలో 1962-63 లో రు 784 లక్షలు ఖర్చుఅయినాయి 1963-64లో రు 284 లక్షలు వ్యయమౌతవి.

ఆగ్నేయ రైల్వేశాఖ వారు పరిశీలనా ప్రాధాన్యతను యిస్తున్నట్టు రైల్వేశాఖ మంత్రికి ఒకరు అన్నారు.

రోజురోజుకూ మరింత పెరిగిపోతున్న పాక్ పరాధీనత

రావల్పిండి, జూన్ 11 (పి టి ఐ)

విదేశ సహాయంపై ఆధారపడే పరిస్థితి పాకిస్తాన్‌కు తగ్గే బదులు ఆపటికాయేడు అధికమవుతున్నదని పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ మహమ్మద్ షోయబ్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ఒప్పుకున్నారు.

"క్రమక్రమంగా విదేశ సహాయాన్ని మానాలనే ప్రభుత్వ ఆశయమని గత శనివారం నాటి బడ్జెట్ ప్రసంగంలో షోయబ్ అన్నారు.

1963 – 64 వ సంవత్సరం రెవెన్యూలో విదేశ సహాయంవల్ల సమకూరిన మొత్తం 48 శాతం కాదా అని ప్రశ్నించగా," అంతకంటె ఏక్కువే ఉండవచ్చు. "అని ఆయన సమాధానమిచ్చారు.

1954–55 లో సరాసరి విదేశ సహాయం 80 శాతం ఉండగా 1958–59లో 36.8శాతం ఉన్నదనీ, 1962–63లో మరికొంత పెరిగినదనీ బడ్జెట్ పత్రాలలోపాటు పెల్లడిచేసిన అధికార పత్రంలో పేర్కొన్నారు.

1963 – 64వ సంవత్సరం రు. 581 కోట్లలో విదేశ సహాయం రు. 281 కోట్ల అంటే సుమారు 48 శాతం అన్నమాట.

అయితే మళ్ళీదీనిలో అమెరికా అందజేసే సైనిక సహాయ మొత్తాన్ని చేర్చలేదు. దానిని కూడా చేరిస్తే విదేశ సహాయ మొత్తంశాతం హెచ్చుతుంది.

పాకిస్తాన్ తనరక్షణ వ్యవస్థకు ఎంత వ్యయపరుస్తుందో అంతే మొత్తాన్ని అమెరికా కూడా అందజేస్తున్నట్టు తెలుస్తున్నది.

రక్షణ కార్య క్రమానికి తాము అందజేసే నిధుల లెక్కలను మరొకరు తనఖీ చేయడం అమెరికాకు ఇష్టం లేనందున ప్రత్యామ్నాయంగా అది అందజేసే సొమ్మును రక్షణకు ఉపయోగించరాదని పాక్ ప్రభుత్వం నిర్ణయించినట్టు ఒక ప్రశ్నకు శ్రీ షోయబ్ సమాధానమిచ్చారు.

రక్షణ సర్వీసులకు గాను వర్తమాన బడ్జెట్‌లో రు. 12 కోట్ల రుణ సహాయాన్ని పాకిస్తాన్ స్వీకరించింది.

సంపద పన్నుద్వారా ఇండియాలో కంటే పాకిస్తానులోనే ఎక్కువ ఆదాయం సమకూరుతుందని భావిస్తున్నట్టు శ్రీ షోయబ్ తెలిపారు వక్ఫుల సంపద ఇండియా సమాచారం సేకరించలేదనీ పాకిస్తాన్ సేకరించిందని ఆయన అన్నారు.

ఇతర దేశాలనుండి పాకిస్తాన్ దిగుమతి చేసుకుంటున్న డీజల్, జట్టీనూనె ఇండియాలోకి దొంగతనంగా రవాణా అవుతున్నదనీ, ఇండియాలో వీటిపై ఎక్సైజ్ సుంకం ఎక్కువగా ఉండడము కారణమనీ ఆయన అన్నారు. ఈ దొంగరవాణాను తగ్గించడానికి వర్తమాన బడ్జెట్‌లో నూతన పన్నులు సూచించడం జరిగిందని ఆయన అన్నారు.

లైబీరియాలో విద్యాసంస్కరణలకు ఇండియా తోడ్పాటు

న్యూఢిల్లీ, జూన్ 11 (పి. టి. ఐ.)

లైబీరియాలో ఆర్థిక సాంఘిక అభివృద్ధి ప్రణాళికలలో విద్యారంగం అభివృద్ధికై ఆ దేశం రూపొందిస్తున్న దీర్ఘకాలిక పథకాలలో సహాయం చేసే నిమిత్తం విద్యావేత్తల బృందం ఒకదానిని లైబీరియాకు పంపాలని యునెస్కో చేసిన అభ్యర్థనను భారత ప్రభుత్వం అంగీకరించింది.

కేంద్ర ప్రభుత్వం శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. డి. ఛంజీ రమణి. ఈ బృందానికి నాయకత్వం వహిస్తారు.

విద్యా మంత్రిత్వశాఖలో విద్యా విషయాల ఉపసలహాదారు డాక్టర్ పి. డి. శుక్లా, విద్యా మంత్రిత్వశాఖ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ హెచ్. పి. గుప్తా, పంజాబు విశ్వ విద్యాలయం ఆర్థిక శాస్త్రం రీడర్ డాక్టర్ గౌతమ్ మాథుర్ ఈ బృందంలో సభ్యులుగా ఉంటారు.

ఈ బృందం ఈ నెల 10 వ తేదీన కొత్త ఢిల్లీనుండి బయలుదేరి ప్యారిస్‌లో యునెస్కో ప్రతినిధులతోను, జెనీవాలో ఐ. ఎల్. ఓ. తోనూ రోమ్‌లో ఎఫ్. ఎ. ఓ. వర్గంతోను సమాలోచనలు జరిపిన అనంతరం లైబీరియాకు బయలుదేరుతారు. ఈ బృందం 1963 సెప్టెంబర్ నెల మధ్య కాలం నాటికల్లా తన విధిని పూర్తిచేయగలదని భావిస్తున్నారు.

ఫ్రెంచి విమానాల ఖరీదీకి భారత వైమానిక సంస్థ ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 11 (పి. టి. ఐ.)

భారత వైమానిక సంస్థకు మూడు కేరవిల్ జెట్ విమానాలను సరఫరా చేయటానికి భారత వైమానిక సంస్థ, సుద్–ఏవియేషన్ అన్న ఒక ఫ్రెంచి సంస్థకు మధ్య కుదిరిన ఒక ఒప్పందంపై నిన్న సంతకాలు జరిగాయి.

ఈ విమానాల మొత్తం విలువ సుమారు 5.65 కోట్ల రూపాయలు ఉంటుంది.

భారత వైమానిక సంస్థ అధ్యక్షుడు, శ్రీ సతీష్‌చంద్ర, ఫ్రెంచి సంస్థ ఉత్పత్తి దారుల పక్షాన సుద్ ఏవియేషన్ అధ్యక్షుడు జనరల్ ఆంద్రేపుగెట్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

జనరల్ పుగెట్, సుద్ ఏవియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ పాల్ సైమోనెట్‌తో కలిసి ప్రత్యేకంగా ఈ వనిమీద ఢిల్లీ వచ్చారు.

ఈ ఒప్పందం ప్రకారం 1963 సంవత్సరం నవంబరు నెల నుండి ఈ విమానాలను సరఫరా చేస్తారు.

1964 ప్రారంభంనుండి ఈ విమానాలు ఐ. ఏ. సి. ట్రంకు మార్గాలలో పనిచేయటం ప్రారంభిస్తాయి.

రష్యాలో పజ్రాల ఉత్పత్తి

(2వ పేజీ తరువాయి)

ఉత్పాదనలోనే. ఆపిడన 1,200 నుండి 1,500 ఎట్మాస్ఫియర్ల వరకూ ఉంటున్నది. ఈ అసాధారణ పరిస్థితులలో పదార్థాల స్వ

నదీజలాల పంపిణీ సమస్య పరిష్కారానికి పునరాలోచన

కేంద్ర జలవిద్యుచ్ఛక్తి బోర్డుకు శ్రీ కన్నంవార్ అభ్యర్థన

బొంబాయి, జూన్ 11 (పి. టి. ఐ.) అయిదు రోజులపాటుకొనసాగుతున్న కేంద్రీ జల విద్యుచ్ఛక్తి బోర్డు సమావేశాన్ని నేడిక్కడ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ ప్రారంభించారు.

కేంద్రీ జలవిద్యుచ్ఛక్తిబోర్డుముప్పయి మూడవ వార్షిక సమావేశానికి బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. పి. యస్. నాయర్ అధ్యక్షత వహించారు. 160 మంది ప్రముఖ ఇంజనీర్లు పదిరోధనా విభాగాల అధికారులు ఈ సమావేశానికి హాజరైనారు.

నలభైకి పైగా వివిధ అంశాలపై వక్తలు సమర్పించడం జరుగుతుంది. ఇరిగేషన్ విద్యుచ్ఛక్తికి సంబంధించిన అనేక విషయాలపై చర్చలు కూడా కొనసాగుతాయి.

శ్రీ కన్నంవార్ తమ ప్రారంభోపన్యాసం సందర్భంలో విద్యుచ్ఛక్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అన్ని రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి కొరత సర్వ సాధారణమై పోయిందని, భవిష్యత్ అవసరాలను ఎక్కువగా అంచనావేయడం అతరువాత వాస్తవావసరం కంటే విని మయం పెరిగిపోవడం జరుగుతుందని, ఆయన వాదించారు.

నదీజలాల పంపిణీ సమస్య ప్రస్తావన

శ్రీ కన్నంవార్ నదీ జలాల పంపిణీ సమస్యను గురించికూడా ప్రస్తావించారు. సమావేశంలో పాల్గొంటున్న ఇంజనీర్లు తదితరులు ఈ సమస్యకు పరిష్కారం ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇరిగేషన్ ఒనరుల సత్వర వినియోగం తక్షణ సమస్య అని చెప్పుతూ శ్రీ కన్నంవార్ ఈ సందర్భంలో మహారాష్ట్ర ఇరిగేషన్ సంస్థ చేసిన సిఫారసులను గూర్చి ప్రస్తావించారు. సమగ్ర నీటి పారుదల పథకాన్ని సిద్ధం చేయడానికి భూమిసర్వే ముఖ్యంగా పారుదలకు భూమిఅనుకూలత, చదును చేయవలసిన అవసరం మొదలైన అంశాలను దృష్టిలో ఉంచుకొని జరిపించాలని ప్రాజెక్టు ప్రాంతంలోని ప్రజల సాంఘిక ఆర్థిక పరిస్థితుల సర్వేకూడా జరిపించాలని, ప్రస్తుతం నడుచుతున్న పంటలు, కావలసినటి పారుదల సౌకర్యాల తీరు, నీటిపారుదల సౌకర్యాలు కల్పించిన అనంతరం పండే పంటలు మొదలైన అంశాలను కూడా వివరంగా పరిశీలించాలని మహారాష్ట్ర ఇరిగేషన్ సంస్థ సిఫారసులు చేసింది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం పరిశీలనసాగించి నిర్ణయానికిరావాలని సూచించిన అంశాల్లో వినియోగానికి ఉపయోగించే నీటినరఫరా పరిమాణం ఒకటి.

ఆధారపడదగిన నీటినరఫరా పరిమాణం నిర్ధారణ

నీటినరఫరా పథకాలు రూపొందించడంలో ప్రస్తుతం 75 శాతానికి ఆధారపడదగిన నీటి సరఫరా పరిమాణంగా తీసుకోవడంవల్ల క్రమంగా అనేక సంవత్సరాలు గడిచినమీదట ఎంతో నీరు వృథాపోవడానికే ఉపయోగపడగలదని, సగటు సరఫరాకు పూర్తి భిన్నంగా ఉండనివిధంగా నీటివినియోగం పొందడం పథకం ఆశయమై ఉండాలనికూడా శ్రీ కన్నంవార్ అన్నారు.

ప్రాజెక్టు ఆర్థిక ప్రయోజనాల పరిశీలన

ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు ఆర్థిక ఫలితాలనంచనా వేయడంలో పరిశీలించే ప్రమాణాల్ని గురించి ఆలోచించాలని కూడా శ్రీ కన్నంవార్ సూచించారు. ప్రత్యక్షంగా చేకూరే ఆర్థిక లాభాలను ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ప్రతి ఎకరం ఇరిగేషన్ విలువను లెక్కకట్టి ప్రాజెక్టు ఆర్థికంగా లాభదాయకమైనదీ కానిదీ నిర్ణయించే ప్రస్తుత పద్ధతి దాదాపు అన్నిరాష్ట్రాల్లోను అనుసరింపబడుతున్న వుటికి శాస్త్రీయమైనదిగా మారిపోతోచడం లేదని ఆయన అన్నారు.

ప్రాజెక్టు విలువ, ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత వ్యవసాయోత్పత్తిలో వర్షాడే అభివృద్ధి — రెంటిని పోల్చి ప్రాజెక్టు ప్రయోజకత్వాన్ని నిర్ణయించడం సబబుగా ఉంటుందని, ఇదేదో కొత్త ఆలోచనేంకాదని, శ్రీకన్నంవార్ అన్నారు. పశ్చిమ రాజ్యాలు ఈ పద్ధతిని అనుసరించాయని కూడా ఆయన తెలిపారు.

ఫరాకా బ్యారేజి ప్రాజెక్టు నిర్మాణం

1970నాటికి పూర్తి చేయాలని కంట్రోల బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11

ఫరాకా బ్యారేజి ప్రాజెక్టు నిర్మాణం నిర్ణీత కాలంలో అంటే 1969–70 నాటికి పూర్తి కాగలదు.

ఫరాకా బ్యారేజి కంట్రోలు బోర్డు ఆరవ సమావేశం యివాళ్ళ ఇక్కడ పూర్తియింది. ఈప్రాజెక్టు నిర్మాణాన్ని నిర్ణీత కాలంలో పూర్తి చేయాలన్ననిశ్చయాన్ని ఈకంట్రోల్ బోర్డు ప్రకటించింది నిర్మాణం త్వరగా కొనసాగటానికి ఈ బోర్డు ఒక కార్యక్రమాన్ని తయారు చేసింది. ఉన్నత అధికారాలుగల సాంకేతిక సంఘాన్ని ఒకదాన్ని యేర్పాటు చేయటం కూడా ఈ కార్యక్రమంలో వుంది. కేంద్రీజల విద్యుచ్ఛక్తి సంఘం అధ్యక్షుని ఆధ్వర్యం క్రింద ఈ సంఘం పని చేస్తుంది. ఫరాకా బ్యారేజిప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు ఫరాకా బ్యారేజి కంట్రోల్ బోర్డులో సభ్యుడై వుండి కార్యదర్శిగా వున్నవారు కేంద్రీ జల విద్యుచ్ఛక్తి సంఘ సభ్యుడు ఒకరు ఈ సాంకేతిక సంఘంలో సభ్యులుగా వుంటారు. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని నిర్ణీత కాలంలో పూర్తిచేసే బాధ్యత ఈ సంఘానికి ఈ ప్రాజెక్టులకు సూపరింటెండెంట్ ఇంజనీర్ తగిన వారిని ఒకరిని ఎన్నిక చేయాలని గూడా నిర్ణయించ బడింది.

ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరికరాల సేకరణకు, సాధక పాదకాలను తూలగించటానికి అధిక ప్రాముఖ్యమివ్వాలని ఈ ఫరాకా ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు నిర్ణయించింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ88.49 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. కలకత్తా నౌకాశ్రమం నిర్వహణ, వరిరక్షణకూ, భాగీరథీ నది నౌకాయానానికి వినియోగపడటానికి ఈప్రాజెక్టుఉద్దేశింపబడింది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పేర్వేరు అంశాలను పరిశీలించటానికిగాను ఈ కంట్రోల్ బోర్డుకు తోడుగా మరి రెండు సంఘాలు నిర్వహణ సంఘం, సాంకేతిక సలహా సంఘం కూడా వున్నాయి.

ఈ బోర్డు అధ్యక్షుడు కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖలో మంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్, ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కరన్సురా బొగ్గుగనుల త్రవ్వకాలు

ఫ్రెంచి సాంకేతిక సహకారం

న్యూఢిల్లీ, జూన్ 11

ఫ్రెంచి ప్రభుత్వ సాంకేతిక సహాయంతో భారతప్రభుత్వం అమలుపరచే పథకాలలో కరన్సురా బొగ్గుగనుల త్రవ్వకాల పథకం ప్రధాన మైందని చెప్పాలి. ఈ త్రవ్వకాలలో యెదురయ్యే సాంకేతిక సమస్యలను కూలంకషంగా పరిశీలించిన తర్వాత ఉభయ ప్రభుత్వాలమధ్య ప్రాజెక్టు ఒప్పందం ఒకటి జరిగింది. ఈ ఒప్పందంపై ఈ రోజున యిక్కడ సంతకాలు జరిగాయి. ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమూర్తి, ఫ్రెంచి రాయబారి కార్యాలయంలో ఆర్థిక వ్యవహారాల సలహాదారు శ్రీ జె. జెర్నాన్ ఆ ఒప్పందంపై సంతకాలు చేశారు. వీరు రాష్ట్రంలోని కరన్సురా బొగ్గు గనులలో ఫ్రాన్స్‌లో అధికంగా అనుసరించబడిన పద్ధతులప్రకారం త్రవ్వకాలు కొనసాగించటమే దీని ఉద్దేశము. ఆ గనులలోని బొగ్గును ఎక్కువగా త్రవ్వటమే ఉద్దేశమైవుంది. ఈ పద్ధతులను అనుసరించడానికి ఇంజినీరింగ్ నిపుణత, గనుల త్రవ్వకంలో అనుభవం ఎక్కువగా అవసరం.

ఫ్రాన్స్‌లోబొగ్గుగనులను నిర్వహించే ప్రభుత్వ సంస్థ సహాయంతో జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ ఈ ప్రాజెక్టును అమలు పరుస్తుంది. ఇందుకు గాను ఫ్రాన్స్‌లో గనులలో పనిచేసేవారు ఈ దేశానికి వస్తారు. వీరు యిక్కడ ఆపరేటర్లు, ప్రదర్శకులుగా పని చేస్తారు. పూర్తిగా శిక్షణపొందిన భారతీయులు బొగ్గునగులలో పనిచేసేవారు. ఇంజినీర్లు వీరితో కలిసి పనిచేస్తారు. ఫ్రాన్స్‌లో గనులలో పనిచేసేవారు నవంబరులో ఈ దేశానికి వస్తారని, వారు ఈ దేశంలో సుమారు ఒక ఏడాది వుంటారని అంచనా.

బ్రిటిష్ దళాల సహాయానికై గవర్నర్‌కు జగన్ సూచన

జార్జిటౌన్‌లో పార్లమెంటు భవనం ఎదుట భారీఎత్తున ప్రదర్శనలు

జార్జిటౌన్, జూన్ 11 (పి.టి.ఐ) పార్లమెంటు భవనం ఎదుట భారీ ఎత్తున నిన్న ప్రారంభమైన ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల మూలంగా ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కొనవలసినదిగా బ్రిటిష్ దళాలను కోరాలని ప్రధాని డాక్టర్ చెడ్డీ జగన్ యథాలాపంగా గవర్నర్‌కు సూచించారని ప్రభుత్వ సమాచారశాఖ ప్రధానాధికారి నేడు తెలియజేశారు.

పార్లమెంటు భవనంలోను, చుట్టుప్రక్కల పైకాయించిన గుంపులను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు నిన్న కాన్పువాయువును ప్రయోగించారు.

నేటికి 52 రోజులనుండి దేశవ్యాప్తంగా సాధారణ సమ్మె సాగుతున్నది.

నిన్నటి సంఘటనలలో ఉద్రిక్తపూరితులైన ప్రదర్శకులు కమ్యూనిస్టు శాఖ మంత్రి శ్రీ క్లాడ్‌స్టన్ విల్సన్‌పై జనరల్ పోస్టాఫీసు భవనంవద్ద దౌర్జన్యం జరిపారు.

ఆయనను పట్టుకుని తన్ని ఆ దుస్సులను చింపివేసారని పోలీసులు పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ బర్న్‌హామ్ శ్రీ విల్సన్‌ను రక్షించారు.

ప్రదర్శకులు కాయకూరలు వండ్ల దుకాణాలను కూడా లూటీచేసారు.

ప్రదర్శనలలో పాల్గొంటున్న స్త్రీలు పార్లమెంటు భవనంలో ప్రధాని కార్యాలయంలో జొరబడి కాగితాలను ధ్వంసం చేసారు.

ఐస్‌లాండ్ ఎన్నికలలో అధికార పక్షాల మెజారిటీ తగ్గుదల

రేక్జావిక్ జూన్ 11 (రాయిటర్) ఐస్‌లాండ్ పార్లమెంటుకు జరిగిన జనరల్ ఎన్నికలలో ప్రభుత్వ పక్షాల మెజారిటీ నాలుగు స్థానాలకు తగ్గింది. 1959 వ సంవత్సరం జనరల్ ఎన్నికల అనంతరం ప్రభుత్వ పక్షాలకు ఆరు స్థానాల మెజారిటీ ఉండేది.

కాలరీల మజ్దూర్ సంఘ సర్వసభ్య సమావేశం

ఆదిలాబాద్, జూన్ 11 (ఎ. ఎస్. ఎస్) రాష్ట్రకాలరీల మజ్దూర్ సంఘం రామకృష్ణాపూర్ శాఖ సర్వసభ్య సమావేశం మంచిర్యాలలో జరిగింది. శ్రీ ఎస్. అమీరుద్దీన్ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

సర్వసభ్య సమావేశంలో శ్రీ ఎస్. నారాయణరెడ్డి ఉపన్యసిస్తూ, సమ్మెలందరూయూనియన్‌కు బలపరచాలని వెల్లడించారు.

బొగ్గు గనులలో ఇతోధిక ఉద్యోగ అవకాశాలు

న్యూఢిల్లీ జూన్ 11

దేశంలో వివిధ ప్రాంతాలలో 1963 ఫిబ్రవరి మాసంలో 849 బొగ్గుగనులలో బొగ్గు త్రవ్వకం పని జరిగిందనీ, వీటిలో నడుస్తున్న రోజుకు 456,613 నుండి కార్మికులకు పని లభించిందనీ గనుల చీఫ్ ఇన్‌స్పెక్టరు అధికార పూర్వకంగా వెల్లడి చేసిన లెక్కలను బట్టి తెలుస్తున్నది. అంతకు ముందు నెలలో 840 బొగ్గు గనులలో మాత్రమే తవ్వకం పని కాని సాగగా నడుస్తున్న రోజుకు 441,977 మందికి మాత్రమే పని దొరికింది.

మలేసియా సమాఖ్య ఏర్పాటు సమస్య :

పరిష్కారమార్గాలపై సంపూర్ణ అంగీకారం

ఇండోనీషియా, ఫిలిప్పైన్స్, మలయా విదేశాంగ మంత్రుల సంయుక్త ప్రకటన

మనిలా, జూన్ 11 (రాయిటర్)

మలేసియా సమాఖ్య ఏర్పాటు సమస్యల పరిష్కారాలపై సంపూర్ణ అంగీకారం కుదిరినట్లు ఇండోనీషియా మలయా ఫిలిప్పైన్స్ విదేశాంగ మంత్రులు నేడు ప్రకటించారు.

వచ్చే నెలాఖరులోగా ఇక్కడ జరగనున్నతమ దేశాల అధినేతలకు సమావేశానికి సిఫార్సును తయారు చేసినట్లు ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

మలయా ఉప ప్రధాని టూన్ అబ్దుల్ రజాక్, డాక్టర్ సుబాంద్రియో శ్రీ ఎమ్మాన్యూయల్ పలెజ్ ముగ్గురూ నాలుగు రోజుల పాటు చర్చలు జరిపిన అనంతరం ఈ ప్రకటన జారీ చేసారు.

"ఈ మూడు దేశాల మధ్య సన్నిహిత సంబంధాలను దృఢతరం చేయడానికి సాధనంగా" కాన్ఫెడరేషన్ ఏర్పాటు ప్రతిపాదనను ఆమోదించాలని ముగ్గురూ అంగీకరించారు.

భద్రత, సుస్థిరత, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సాంఘిక వృద్ధి మొదలైన సమష్టి సమస్యలపై అన్ని స్థాయిలలోనూ ఈ మూడు ప్రభుత్వాలు సంప్రదింపులు జరపడానికి ఒక మంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసినదిగా తమ నాయకులకు సిఫార్సు చేయాలని వారు అంగీకరించారు.

ఈ ప్రాంతంలో ఏవిధమైన విధ్వంసం జరగకుండా రాజకీయ సుస్థిరత, భద్రతలను కాపాడడం ఈ మూడు దేశాల ప్రధాన బాధ్యతనికూడా విదేశాంగ మంత్రులు అంగీకరించారు.

"మలేసియా సమాఖ్య ఏర్పాటు ప్రతిపాదనఫలితంగా నెలకొన్న సమష్టి సమస్యలను ఏవిధంగా పరిష్కరించాలనే విషయంపై సంపూర్ణ అంగీకారం ఏకాభిప్రాయం కుదిరాయి" అని ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తరబోర్నియో తమకు చెందాలనే ఫిలిప్పైన్స్ వాదనపైకూడా వారు చర్చించారు. న్యాయంగాను, సత్వరంగానూ ఈ సమస్యను ఎలా పరిష్కరించాలనే విషయంపైకూడా వారు ముగ్గురి మధ్య అంగీకారం, ఏకాభిప్రాయాలు కుదిరాయి.

ఈ మూడు రాజ్యాలకు సంబంధించిన అన్ని విషయాలను, సమస్యలనూ స్పష్టీకరించుకోవడం జరిగినదనీ, తద్వారా ఈ సమావేశ లక్ష్యం సిద్ధించినదనీ టూన్ అబ్దుల్ రజాక్ అన్నారు.

సంప్రదింపులకు యంత్రాంగాన్ని ఏర్పాటుచేయడానికి మలయా తనంతట తాను వాగ్దానం చేసినదని ఆయన అన్నారు.

మలేసియా సమాఖ్య ఏర్పాటు పట్ల ఇండోనీషియా, ఫిలిప్పైన్స్‌లు తమ వ్యతిరేక వైఖరిని వదలుకొన్నట్లు సమావేశ వర్గాలవారు అన్నారు.

అయితే సమాధానికి ప్రతిగామలయా యీ క్రింది వాటికి అంగీకరించినట్లు యీ వర్గాల వారు అన్నారు.

1. మలేసియా సమాఖ్య ఏర్పాటుపై సింగపూర్, బ్రూనీ, ఉత్తర బోర్నియో, సారవాక్‌లలో జనవాక్య సేకరణ జరపడం.

2. మలేసియా సమాఖ్య ఏర్పాటు అనంతరమైనా ఉత్తరబోర్నియా ఫిలిప్పీయిన్స్‌కు చెందాలనే సమస్య పరిష్కారానికి నిర్దిష్ట చర్యలు గైకొనడం ఈ జనవాక్య సేకరణ కార్యక్రమాన్ని నమితికానీ, తట్టస్థ కమిషన్ కానీ పర్యవేక్షించాలని ఈ విదేశాంగ మంత్రులు అంగీకరించారు.

రాష్ట్రపేస్ సలహా సంఘ సభ్యుల నియామకం

అఖిల భారత వార్తా పత్రికా సంపాదకుల సమావేశ పరిశీలన

న్యూఢిల్లీ, జూన్, 11 (పి. టి. ఐ)

శ్రీ సి. కె. భట్టాచార్య ఎం. పి. అఖిలభారత వార్తాపత్రికా సంపాదకుల సమావేశం అధ్యక్షులు. [illegible] ప్రదేశ్ సలహా సంఘములను [illegible] లతో ఏర్పాటుచేసినట్లు [illegible] లయం ప్రకటించింది.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ఎం. పి. ఎడిటర్ ఆంధ్రజ్యోతి, శ్రీ వెంకటశేషయ్య, ఎడిటర్ "ఆంధ్రప్రభ" శ్రీ అనిడ్ అలీఖాన్, ఎడిటర్ సియాసత్, శ్రీ నరోత్తంరెడ్డి ఎం. పి. ఎడిటర్, గోలకొండ పత్రిక యుధ్‌వీర్, ఎడిటర్, మిలాప్, శ్రీ మన్నూర్ హుస్సేన్ ఎడిటర్, "రేహ్నుమా. ఇ. డక్కన్" శ్రీ కె. సుబ్రహ్మణ్యం, ఎడిటర్ ఆంధ్ర శనత శ్రీ వి. బి. రాజు, ఎడిటర్ డెయిలీ న్యూస్, శ్రీ కె. ఆర్. పట్టాభిరాం, ఎడిటర్ డక్కన్ క్రానికల్.

ఢిల్లీలో ఉష్ణోగ్రత తగ్గుదల

న్యూఢిల్లీ, జూన్ 11 (పి. టి. ఐ.) కొన్ని రోజులుగా మండుటెండలకు గురైన రాజధాని నగరంలో నేటి మధ్యాహ్నం వర్షం కురియడంతో పురజనులు సంతసించారు. నగరంలో ఉష్ణోగ్రత 37 సెంటిగ్రేడ్ డిగ్రీలనుండి 28 డిగ్రీలకు తగ్గిపోయింది.

సుమారు ముప్పావు గంటలో ఒక అంగుళానికిపైగా వర్షం పడింది.

ఉరుములతోను సుడిగాలితోను కొంత సేపు వడగళ్ళవాన కురిసింది. ముఖ్యంగా ఈ వారంలో ఢిల్లీ ఢిల్లీ గరిష్ట ఉష్ణోగ్రత 38.2నుండి 42.4 సెంటిగ్రేడ్ డిగ్రీలకు హెచ్చింది. ఈ వేసారంభంలో ఒకటి రెండు సార్లు వాన కురిసినప్పటికీ ఎండల తీవ్రత తగ్గలేదు పైగా ఉక్కపోత ఎక్కువే అయింది.

అటవీ సంపద అభివృద్ధికై ఇతోధిక కృషి

కేంద్రమంత్రి డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ విజ్ఞప్తి

శ్రీనగర్, జూన్ 11 (పి. టి. ఐ) దేశంలోని అరణ్య సంపదను అభివృద్ధి పరచటానికి ఆగ్రప్రాధాన్యతను యివ్వాలని కేంద్రీ వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నేటి ఉదయం యిక్కడ కేంద్ర ఫారెస్టుబోర్డు స్థాయీసంఘం తృతీయ సమావేశం ప్రారంభిస్తూ అన్నారు.

కేంద్రీ వ్యవసాయశాఖ మంత్రి వుపన్యసిస్తూ ఇలా చెప్పారు:

మనకు స్వాతంత్ర్యం లభించిన తరువాత అంటే 1952 వ సంవత్సరంనుండి దేశంలోని అరణ్య ప్రాంతాలను అభివృద్ధి చేయటంవల్ల అధికారోత్పత్తి పథకము నదీలోయ ప్రాణాళికలు పునరావాస ప్రాజెక్టులు మొదలైనవాటితో మనము విస్తారమైన అరణ్య ప్రాంతాలు కోల్పోయినామనే భావం దేశంలో కనుపిస్తూంది.

భావికాలంలో కూడా యిలాగే సాగితే, వరదల ప్రమాదాలనుండి మనం రక్షణ పొందలేమనే భయం వ్యక్తమౌతూంది. పరిశ్రమకు అత్యవసర కార్యములకు అవసరమైన కలప లభించనందువల్ల మనం విపత్కర పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుంది. పరిశ్రమలకు అవసర కార్యనిర్వహణకు కలప మనకు ప్రధానమైనది.

రాష్ట్రప్రభుత్వాలు అరణ్య సంపదను అభివృద్ధి పరచడానికి కృషి చేయాలి. ప్రపంచంలోని ఆహారములన్నిటిలోను అరణ్య సంపద మిక్కిలి ప్రధానమైనది. దీనిని నిరవధికంగా పునరుద్ధరించుకోవటానికి అవకాశములు కలిగి వుండటమే అరణ్య సంపదకు గల విశిష్టత అరణ్యాభివృద్ధికి వివేకవంతమైన కృషి జరిపితే ఒక ప్రదేశంలో పెక్కు మార్లు అరణ్యమును నెలవు చేయవచ్చు.

ఫారెస్టు సర్వేసు త్వరలో అఖిల భారత స్థాయిలో నెలకొల్పబడుతుంది.

రెండు దినాల కార్యక్రమంలో అనేక విషయాలు చర్చకు వచ్చినాయి. అడవులు రాజ్య కలపమీదులు, రైల్వేలకు కలపసరఫరా, వీటిలో ముఖ్యమైనవి. దేశంలోని అరణ్య సంపదను అభివృద్ధి చేయటానికి ప్రత్యేక కార్యవిధానం ఒకటి రూపొందిస్తున్నారు.

కాశ్మీర్‌లో అరణ్య సంపదను అభివృద్ధి చేయటానికి ఉద్భవుతున్న కృషిని, కాశ్మీర్ అరణ్యశాఖామంత్రి శ్రీ దిన్ మహమ్మద్ వివరించారు.

కాశ్మీర్‌లో అరణ్య సంపదనుయితర ప్రయోజనాలకు మంచిలేకపోవటానికి గల కారణము, పర్వతమైన కారణాలు—సౌకర్యములు లేకపోవటమేనని ఆయన అన్నారు. కాశ్మీర్ వరకు రైలుమార్గము చేయటం అత్యంత ప్రధానావసరమని శ్రీ మహమ్మద్ అన్నారు.

మాస్కో చర్చలలో అమెరికా ప్రతినిధిగా హారిమన్ నియామకం

వాషింగ్టన్, జూన్ 11 (రాయిటర్) అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యపై వచ్చేనెలలో మాస్కోలో జరగనున్న అగ్రరాజ్య త్రయచర్చలలో అమెరికా ప్రతినిధిగా విదేశాంగశాఖ ఉపమంత్రి అవరెల్ హారిమన్ పాల్గొంటారు.

త్రిశూలీ ప్రాజెక్టు నిర్మాణానికి ఇండియా సహాయం

నేపాలీ భారతపత్రిక ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 11

త్రిశూలీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చెయ్యడంలో భారత దేశం చూపిన సమహత్తర శ్రద్ధాసక్తులను గురించి నేపాలీ భాషతో వెలువడే "నయీ ఉమ" అనే వారపత్రిక ప్రకటిస్తూ "భారత దేశం చేసిన సేవా సహాయాలకు ఇది శాశ్వత చిహ్నంగా ఉంటుంది" అని వ్రాసింది.

త్రిశూలీ ప్రాజెక్టు పని చురుగ్గా జరగనందుకు భారతదేశాన్ని విమర్శించిన వారిని గురించి వ్రాస్తూ ఈ పత్రిక మత పత్రికా సంపాదకుడు స్వయంగా ఈ ప్రాజెక్టు నిర్మించిన ప్రదేశానికి వెళ్ళి వచ్చారనీ, ఆయన ప్రాజెక్టు పని మందకొడిగా సాగుతున్నదన్న ఆరోపణ "ఆధార రహిత మైదనీ" స్వయంగా తెలుసుకోవడం జరిగిందనీ వివరించింది. ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది" ప్రాజెక్టు నిర్మాణం సకాలంలో పూర్తి చెయ్యడానికి ప్రాజెక్టు అధికారులు ఇలా వేగిర పడుతున్నారు. రాత్రింబవళ్ళు పని జరుగుతోంది. "విధ్యుక్త ధర్మం వట్ల శ్రద్ధ వహించి, పని సకాలంలో పూర్తి చెయ్యడానికి పట్టుదల చూపినందుకు ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరును అభినందించి, విమర్శకులను ఉద్దేశించి ఈ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది" ఈ ప్రాజెక్టుకు విషయంలో వచ్చిన ఇటువంటి విమర్శమన కృతఘ్నతను తెలియ చేస్తుంది, ఇది మనకు క్షేమం కాదు."

తెహరాన్ వీధులలో సాయుధ దళాలగస్తీ

దౌర్జన్యానికి తలపడిన వారిని వెంటనే కాల్చివేయాలని ఉత్తరువులు

తెహరాన్, జూన్ 11 రాయిటర్ హింస, అశాంతి చర్యలకు ఎవరు పాల్పడినా వెంటనే కాల్చివేయాలన్న ఉత్తరువులతో సాయుధ దళాలు మషీన్ గన్నులు బాయొనెట్టు చేత ధరించి తెహరాన్‌లో నేడు విన్యాసాలు జరిగాయి.

నగరంలోవ్యాపారంమాత్రంమామూలుగానే సాగింది. సమ్మె జరపాలని ఆ దేశంఉన్నప్పటికీ ఒక బజారుప్రాంతంలో కొన్ని దుకాణాలు తప్ప నగరంలోని దుకాణాలన్నీ తెరిచే ఉన్నాయి.

దుకాణాలన్నీ మూసివేయాలనీప్రజలు ఇళ్ళల్లో ఉండాలని కోరుతూ నిన్న రాత్రి ఇక్కడ కరపత్రాలు పంచి పెట్టబడ్డాయి.

రైల్వేలలో కార్మిక కాంట్రాక్టు నిర్మాణ సహకార సంఘాలు

అభివృద్ధికి పరిశీలక బృందం సిఫార్సులు

న్యూఢిల్లీ, జూన్ 11

రైల్వేలు, తంతి తపాలా శాఖ నిర్వహణ క్రింద ఉన్న సహకార సంఘాలను గురించి పరిశీలించేందుకు గాను కేంద్రీ సమాజాభివృద్ధి, సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖ నియమించిన పరిశీలన బృందం కార్మిక నిర్మాణ సహకార సంఘాల అభివృద్ధికి ప్రోత్సాహం కల్పించేందుకు తీసుకోవలసిన చర్యలకు సంబంధించి అనేక సిఫార్సులు చేసింది. తృతీయ ప్రణాళికలో ఇక మిగిలిన కాలంలో రైల్వేలలో 150మంది కార్మిక నిర్మాణ సహకార సంఘాలు నెలకొల్పాలని ఈ బృందం సిఫార్సుచేసింది.

రైల్వే పరిపాలన శాఖ కార్మిక కాంట్రాక్టు,నిర్మాణ సహకారసంఘాలు క్రమంగా అభివృద్ధి చెందడానికి తగిన ప్రోత్సాహం ఇస్తూ వచ్చిం దిసిబ్బంది వసతి గృహాలు మొదలైన వాటి నిర్మాణం కాంట్రాక్టులు ఇప్పుడే సహకార సంఘాలకు ఇస్తున్నారు. 1961–62 వ సంవత్సరంలో ఇల్లా ఇచ్చిన కాంట్రాక్టుల మొత్తం విలువ దాదాపు రూ 4 లక్షల వరకు ఉన్నది.

కార్మిక కాంట్రాక్టు, నిర్మాణ సహకార సంఘాల అభివృద్ధి పట్ల రైల్వే మండలి 1954 నుంచి శ్రద్ధవహిస్తున్నది. 1961 లో ఈ మండలి కార్మిక సహకార సంఘాలకు సౌకర్యాల కల్పన నిధిందీ వసతి గృహాల నిర్మాణం, నిర్వహణ పనులకు సంబంధించిన చిన్నతరహా పనులకు కాంట్రాక్టు ఇవ్వడానికి నిర్ణయించింది.

రాధాకృష్ణన్‌తో అడ్‌లాయ్ స్టీవెన్సన్ ఇష్టాగోష్ఠి

న్యూయార్క్, జూన్ 11 (రాయిటర్) ఐక్యరాజ్యసమితిలో అమెరికాదేశపు ప్రధాన ప్రతినిధి శ్రీ అడ్‌లాయ్ స్టీవెన్సన్ నేటిదినం యిక్కడ భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు

గౌరవ లాంఛన ప్రాయమైన యీ సమావేశంలో భారత రాష్ట్రపతితో శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ దాదాపు 25 నిమిషాలు ఇష్టాగోష్ఠి జరిపినట్లు అమెరికన్ అధికార వర్గాల వారు వివరిస్తున్నారు.

ఇద్దరు రాజకీయ వేత్తలు, నిన్నటి దినం ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ శ్రీ ఉథాంట్ యిచ్చిన విందులో కూడా కలుసుకున్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఆ వెనుక పలువురు వ్యక్తిగత మిత్రులను స్వీకరించారు. నేటిమధ్యాహ్నం న్యూయార్క్ విశ్వవిద్యాలయం డాక్టర్ రాధాకృష్ణన్‌కు గౌరవ డాక్టరేట్ పట్టం సమర్పించింది.

లఘుపరిశ్రమలకు స్టేట్ బ్యాంకు ఋణములు

న్యూఢిల్లీ, జూన్ 11 [పి.టి.ఐ.] లఘుపరిశ్రమలకు స్టేట్ బ్యాంక్ యిచ్చే ఋణముల పరిమితి 1963వ సంవత్సరము మార్చి మాసాంతానికి1,302,20 లక్షలకు వృద్ధిఅయింది ఈ బ్యాంక్‌వల్ల ఋణములు పొందిన లఘుపరిశ్రమల సంఖ్య 2,917 నుండి 3,289కి పెరిగింది.

స్టేట్ బ్యాంక్, క్రెడిట్ గ్యారంటీ పథకాన్ని వినియోగించుకొంటూంది.

లఘుపరిశ్రమలకు మధ్యకాల ఋణములను గురించి స్టేట్ బ్యాంక్ ప్రత్యేకశ్రద్ధ వహిస్తుంది.

'భారతీయ ముస్లిములు తరిమి వేత సమస్య'

జనరల్ అసెంబ్లీకివేదించడానికి పాక్ ప్రభుత్వయోచన

రావల్పిండి జూన్ 11 పి. టి. ఐ. అస్సాం త్రిపురా ప్రాంతాలనుండి భారతీయ ముస్లిములను తూర్పు పాకిస్తాన్‌కు తరిమివేత సమస్యను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టే విషయంపై పాకిస్తాన్ ప్రభుత్వం యోచిస్తున్నదని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో నేడు జాతీయ అసెంబ్లీలో ప్రకటించారు.

జనరల్ అసెంబ్లీలో ఏ సమస్యనైనా ప్రవేశ పెట్టడానికి కొన్ని పరతులు పూర్తి కావలసి ఉన్నాయని పాకిస్తాన్ విషయంలో మినహాయింపు ఉండదని కూడా ఆయన అన్నారు.

మాజీ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ ఇదివరకు ఒకసారి జనరల్ అసెంబ్లీలో ఈ విషయాన్నిగూర్చి ప్రస్తావించారుకాని అందుకు కొన్ని పరిమితులు వున్నాయని ఆయన అన్నారు.

కుర్దిష్ గెరిల్లాల కోసం ఇరాక్ సైనికుల గాలింపు

ములాము సఫాను పట్టి తెచ్చిన వారికి బహుమానం ప్రకటన

బాగ

వ్యాపార సరళి

కొత్తూరు పీతయ్య గుప్త
ఫోన్ : 41255

100 శాతంగా 9మంది కూడా

మంగళవారం 11-6-1968

పప్పు నియ్యం కొ॥	64-00	72-00
పప్పు నియ్యం పా॥	68-00	5-00
కొడ్డు నియ్యం	50-00	5-00
పసరంగల్ సూపర్		
ప్రైమ్	75-00	60-00
అక్కుళ్ళు	58-00	57-00
19 కిం॥	59-00	57-00
ఫస్టీ లోగాలు	84-00	66-00
పెద్ద కొక్కులు	42-00	47-00
పప్పుకొక్కులు	32-50	38-50
తప్పి " 2 కి॥	35-50	38-50
పసుపు	145-00	148-00
పెద్ద కంకులు	68-50	38-00
సన్న కంకులు	56-00	60-00
పెసలు	49-00	48-50
మినుములు	70-00	76-00
పెసరగుం	45-50	48-50
ఉలవలు	30-50	31-00
పెల్లాం	90-00	100-00
మిర్చి	280-00	297-00
చింతపండు కొ॥	50-00	80-00
తల్లి గడ్డ	22-00	26-0
గోధుమలు పా॥	60-00	68-00
పక్క గోధుమలు	52-00	54-00
శనగలు	45-00	48-00
పుట్నాలు	95-00	110-00
ఉలవాతి కలుపు		80-00
పెద్ద ఉలవాతి	112-00	114-00
ఆముదాలు	56-00	58-00
కత్తిగింజలు	36-50	38-50
మూకె	18-50	—
పెద్ద కంటిపప్పు	85-00	90-00
చిన్న కంటిపప్పు	78-00	80-00
నిమ్మకు పప్పు	100-00	105-00
పెసర పప్పు	62-00	66-00
పెసర పప్పు	52-50	56-0
పిరిపెసర పప్పు	73-00	78-00
అంక పప్పు	48-00	50-00
ధనియాలు	80-00	75-00
ఇలాతికాయ		62-00

బొంబాయి మార్కెట్

బొంబాయి జూన్ 11

బులియన్ కెండి రెడి	22-50
ఫుటీక	100-00
పాదరసం	2400
కర్పూరం	15-5
అణంగాలు	320-00
మిరియాలు	147-00
రాగిగుమ్మ	576-00
సీసం	205-00
కనకం	260-00

నూనె గింజలు రెడి

వేరుశెనగ పెద్దది	46-50
నిజాం	47-25
కోరమాండల్ రెడి	48-75
నూనెగింజలు (బాయిదా)	
అవిశె పెద్దది	36-25
చిన్నది	35-00
ఆముదాలు (కుళ్ళాకు)	31-25
" పెద్దది	30-00
వేరుశెనగ నూనె రెడి	18-45
అవిశెనూనె	14-00
కొబ్బరినూనె	27-75
ఆముదం (మొదటిరకం)	18-9
(రెండవరకం)	12-75

అలబామా గవర్నర్‌కు కెన్నెడీ హెచ్చరిక

వాషింగ్టన్, జూన్ 11 (రాయిటర్)

రేపుటన్కలోసా యూనివర్సిటీలో ఇద్దరు నీగ్రోవిద్యార్థులకు ఇవ్వనున్న ప్రవేశం విషయంలో ఎటువంటి జోక్యం చేసుకోరాదని అలబామా గవర్నర్ జార్జి వాలెస్‌కు ప్రెసిడెంట్ కెన్నెడీ హెచ్చరించారు.

అధికార ఆజ్ఞోల్లంఘన విషయంలో ఒక దృష్టాంతాన్ని నెలకొల్పాలనే మనస్తత్వాన్ని విడనాడని పక్షంలో రాగల పరిణామాలను గురించి యోచించుకోవాలని ఆయన ఒక టెలిగ్రామ్‌లో వాలెస్‌ను హెచ్చరించారు.

ఫిలిప్పైన్స్ జాతీయ దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జూన్ 11

ఫిలిప్పైన్స్ జాతీయ దినోత్సవ సందర్భంగా ఆ దేశం అధ్యక్షునకు రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ పంపిన శుభాకాంక్ష సందేశం.

మీ దేశపు జాతీయ దినోత్సవ సందర్భంలో మీరు, మీ ప్రభుత్వానికి, మీ ప్రజలకు నా తరఫున, భారత ప్రజల తరఫున శుభాకాంక్షలను అందజేయ కోరుతున్నాను. మీరు మంచి ఆరోగ్యం కలిగి సుఖంగా వుండాలనీ, ఫిలిప్పైన్స్ ప్రజలు క్షేమంగా వుండి అభివృద్ధి చెందాలని మేము కోరుతున్నాము.

నిర్బంధ పొదుపు పథకానికి వ్యతిరేకంగా నిరసన సమ్మె

బొంబాయిలో జరపనున్నట్టు శ్రీ డాంగే ప్రకటన

హైదరాబాద్, జూన్ 11 (పిటిఐ)

నిర్బంధ పొదుపు పథకాన్ని వ్యతిరేకించడానికి అవసరమైతే బొంబాయిలో ఒకరోజు విరవనగా సమ్మె జరపాలని ఏ. ఐ. టి. యు. సి నిర్ణయించినదని ఏ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఏ. డాంగే వెడిక్కడ పత్రికటించారు

స్టాక్ ఎక్స్ఛేంజీల్లో స్పెక్యులేషన్ వ్యాపారం సాగించడానికి అత్యవసరపరిస్థితి అమలు కానప్పుడు మేముకూడా మామూలు పరిస్థితులలో లాగానే వ్యవహరించడానికి నిశ్చయించుకున్నామని శ్రీ డాంగే అన్నారు.

"వైసాహామ్, వైసాదామ్, నహితో వైసాదామ్, వైసాహామ్ (పనినిబట్టి ప్రతిఫలం, లేదా ప్రతిఫలానికి తగ్గట్టు పని) కార్మికులకు పనినిబట్టి ప్రతిఫలం ఇవ్వాలి. ఇవ్వనట్లయితే కార్మికులు సాధించి తీరుతారు—అని శ్రీ డాంగే ఉద్ఘాటించారు.

రాష్ట్ర కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మధ్యూంమొహియొద్దీన్ సభకు అధ్యక్షత వహించారు.

పరిస్థితి మారింది

"వైనీయులు దురాక్రమణ జరిపిన గత అక్టోబరు, నవంబరు మాసాలలో ఉన్న పరిస్థితి నేడులేదు. వైనాదళాల ఉపసంహరణ జరిగిన తరువాత ఉత్తర సరిహద్దు ప్రాంతాలలో ప్రశాంతి నెలకొంది. అది తాత్కాలికము అస్థిరము అయినప్పటికి ప్రశాంతి నెలకొనడమే మాత్రం వాస్తవం" అని శ్రీ డాంగే అన్నారు.

"వైనా దురాక్రమణ అనంతరం కార్మికులు పారిశ్రామిక శాంతి ఒప్పందాన్ని అమలుపరచారు జాతీయ రక్షణ నిధికి విరాళాలిచ్చారు. అదనంగా కూడా పని చేశారు. అయితే కార్మికులకు కలిగిన ప్రతిఫలమేమిటి ?

వివిధ రకం సోషలిజం

ధరలు, పన్నులు చుక్కలనంటాయి. ఎంతోమంది కార్మికులను తొలగించారు. నిరుద్యోగం పెరిగిపోయింది. ఆదాయం పన్నుపైన సర్‌ఛార్జి విధించారు. నిర్బంధ పొదుపు పథకం ప్రవేశపెట్టారు. ఇక ఇప్పుడు నిర్బంధ బీమా పథకం ప్రవేశపెడతామంటున్నారు. పేద ప్రజలపైన ఇన్ని భారాలు మోపి ధనికులను మాత్రం అరికాలికి ముల్లునాటకుండా కాపాడుతున్నారు. వింత రకం సోషలిజమిది" అన్నారు శ్రీ డాంగే.

మూడు వందల కోట్ల మేరకు వేసిన కొత్తపన్నులను వ్యతిరేకిస్తూ బ్యాంకులు, నూనె పరిశ్రమ, ఎగుమతి దిగుమతి వాణిజ్యము మొదలైన పరిశ్రమల్ని జాతీయం చేయమని ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించమని కూడా శ్రీ డాంగే అన్నారు.

"కాని, ప్రభుత్వం పెట్టుబడిదారులను ముట్టుకోవడానికి భయపడింది. అందుకే మేము నిర్బంధ పొదుపు పథకాన్ని వ్యతిరేకించి నిశ్చయించాము. దాన్ని అంత మొందించి తీరుతాము," అని ప్రకటించారు.

బ్యాంకుల్ని, నూనె పరిశ్రమను జాతీయం చేయాలన్నదే నేడు భారత కార్మికవర్గ పోరాటం నినాదం కావాలని, ఈ కోర్కెల సాధనకు దేశవ్యాప్తంగా ప్రజాశక్తులపక్షాన్ని సమర్పించడానికి నిర్ణయం గైకొనబడిందని శ్రీ డాంగే అన్నారు.

సంతకాల సేకరణవల్ల ఏంజరుగుతుందని ప్రశ్నించేవారికి సమాధానంచెబుతూ నేడు అత్యధికంగా వ్యాపించి ఉన్న అసంతృప్తిలో నుండి ఉద్యమాన్ని నిర్మించాలని కోటిమంది ప్రజలలో కదలిక వచ్చి, లక్షమంది ప్రజలు పార్లమెంటుకు నడిచివెళితే తప్పకుండా దేశ మంతటా దాని ప్రభావం పడుతుందని శ్రీ డాంగే అన్నారు.

రాష్ట్ర ఏ. పి టి. యు. సి మహాసభ పరిసమాప్తి

గతమూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న రాష్ట్ర ఏ. ఐ. టి. యు. సి శాఖ మూడవ వార్షిక మహాసభ నేటి సాయంత్రంతో ముగిసింది.

ట్రేడ్‌యూనియన్ పోరాటం, అధికధరలు, పన్నుల హెచ్చింపు, నిర్బంధ పొదుపు పథకం మొదలైన అంశాలపై మహాసభ తీర్మానాలు ఆమోదించింది. రాష్ట్రమంతటినుండి 585 మంది ప్రతినిధులు మహాసభకు హాజరైనారు ప్రతినిధులలో 69 మంది మహిళలు ఎక్కువగాగుంటారు. ప్రాంతంనుండి వచ్చిన వారు—ఉన్నారు.

సుమారు 50 వేలమంది కార్మికులకు ప్రాతినిధ్యం వహించే 50 మంది సుమ్మా ద్యా వ ప్రతినిధులు యీ మహాసభకు హాజరైనారు.

ప్రతినిధులో ముగ్గురు పార్లమెంటు సభ్యులు, పద్దురు అసెంబ్లీ సభ్యులు, ఇద్దరు ఎగువ సభసభ్యులు, 125 మంది మునిసిపల్ కౌన్సిలర్లు, 125 మంది పంచాయితీ అధ్యక్షులు ఉన్నారు.

1959—60 సంవత్సరంలో పరిశీలించిన బలాబలాల ప్రకారం ఏ. పి. యు సి సభ్యత్వం 67 వేలు. ఐ. యన్. టి. యు. సి సభ్యత్వం 12 వేలు హింద్ మజూర్ సభ సభ్యత్వం 2 వేలు 1961—62 సంవత్సరంలో ఏ.పి.టి.యు.సి. సభ్యత్వం లక్షాఇరవై అయిదువేలకు పెరిగిందని ఏ. పి. టి. యు. సి ప్రతినిధి తెలియచేశారు.

అధ్యక్షుడుగా శ్రీ కె. యల్ నరసింహారావు ఎన్నిక

ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యునియన్ అధ్యక్షుడుగా శ్రీ కె.యల్ నరసింహారావు అధ్యక్షుడుగాను, శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి ప్రధానకార్యదర్శిగానుఎన్నికైనారు సుమారు పదిహేను సంవత్సరాలనుండి రాష్ట్ర ఏ. పి. టి. యు. సి. శాఖకు శ్రీ మధ్యూం మొహియుద్దీన్ అధ్యక్షుడుగా ఉన్నారు. ఇతర కార్యవర్గ సభ్యులనుకూడా మాహాసభ ఎన్నుకొన్నది.

టిటో సుకర్నో సంభాషణలు

(1వ పేజీ తరువాయి)

ఉన్నదని కూడా ఈ పరిశీలకులు భావిస్తున్నారు.

చైనా పత్రికలలో వెలువడిన ఇటువంటి విమర్శలు "విడివాదం, హానికరమూ, విధ్వంసకరము" అయినవని పేర్కొన్న యుగోస్లావియా ప్రతినిధి ఈ విమర్శలను కూడా త్రోసివుచ్చారు.

ప్రపంచంలో తటస్థరాజ్యాల పలుకుబడి పెరగడంవల్ల చైనీయులను, దూర ప్రాచ్యంలో చైనా అనుయాయక కమ్యూనిస్టు అనుయాయపార్టీలలోనూ "అస్థిమిత" వైఖరినే ఈ విమర్శలు సూచిస్తున్నాయని యుగోస్లావియా వర్గాలలో మరొకరు అన్నారు.

ఇది ఇలా ఉండగా సుకర్నో యుగోస్లావియా పర్యటన పట్ల హర్షం ప్రకటిస్తూ రెండు ప్రముఖ యుగోస్లావియా పత్రికలు సంపాదకీయాలు వ్రాశారు.

"యుగోస్లావియ, ఇండోనీషియా సంబంధాల పటిష్టతను, శాంతి సంస్థాపనోద్యమానికి" ఉభయ దేశాల నాయకుల చర్చలూమరింతతోడ్పడ గలవని బాల్కాన్ పత్రిక సంపాదకీయం వ్రాసింది.

ఉభయ దేశాలకు మధ్య పరిష్కరించలేని సమస్య లేదితనలేగా ఈ రెంటి మధ్యా సహకారం పెంపొందినదని పోలిటిక్ వ్యాఖ్యానించింది.

కాంగ్రెస్ పట్ల సహకార వైఖరికి స్వస్తి

పి.యస్.పి. నూతనాధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషి ప్రకటన

భోపాల్ జూన్ 11 పి టి ఐ

పి. యస్. పి ఇప్పటివరకు ప్రభుత్వంపట్ల సహకారాత్మక వైఖరి అవలంబించిందని కాంగ్రెస్ ప్రభుత్వం గురించిన పోవడం శోచనీయమని నూతనంగా ఎన్నికైన పార్టీ చైర్మన్ శ్రీ యస్. యం. జోషి వేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించినూ అన్నారు

కాబట్టి ఇకపార్టీ జాతీయ మహాసభ నిర్దేశించిన కార్యప్రణాళిక అనుసరించడం తప్పి గత్యంతరం లేదని శ్రీ జోషి ప్రకటించారు.

ప్రజాభిప్రాయాన్ని సమీకరించి పోరాటానికి పరిజల నాయకత్వం చేయాలన్న మహాసభ రాజకీయ తీర్మానాన్ని ప్రస్తావిస్తూ శ్రీ జోషి పై విధంగా అన్నారు.

అధికార తీర్మానం గాలివాటాన్ని సూచించగా, పరిస్థితిని ఎదుర్కొనడంలో విఫలమైన నెహ్రూ ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరుతూ ప్రత్యేక పెట్టుబడి సవరణ ఆర్డినెన్సు తీవ్రతను తీసుకువచ్చిందని శ్రీ జోషి అన్నారు.

ఉద్యమ స్వరూపం

పి. యస్. పి. ప్రారంభించ దలచిన ఉద్యమ స్వరూపం ఇంకా నిర్ధారణ కాలేదని వచ్చే మహాసభలోగా నిర్ణయించడం జరుగుతుందని శ్రీ జోషి తెలిపారు.

ఒత్తిడి తీసుకుని వచ్చినట్లయితే సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడి తీరుతుందని, ప్రజల అసంతృప్తిని, నైరాశ్యాన్ని ఉపయోగించుకొని అధికారాన్ని చేజిక్కించుకోవడం పార్టీ ఉద్దేశం కాదని శ్రీ జోషి అన్నారు.

ఆ ఆశయాన్ని సాధించడానికి ఇతర సోషలిస్టు శక్తుల సహకారాన్ని పి. యస్. పి. నిరాకరించలేదని కూడా శ్రీ జోషి అన్నారు.

పోరాటానికి నాయకుల విముఖత

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలన్న పార్టీ కార్యకర్తల అభిప్రాయాలతో కొందరు నాయకులు ఏకీభవించడం లేదని, ఏమైనప్పటికి ప్రస్తుత క్లిష్ట పరిస్థితి నెదుర్కొనడానికి ప్రజల్లో విశ్వాసం కల్పించ వలసిన అవసరం ఉందని పి యస్. పి చైర్మన్ అన్నారు.

చైనా దురాక్రమణను ఎదుర్కొనగల స్థైర్యాన్ని ప్రజలలో కలిగించడమే పి. యస్. పి. ప్రధానాశయమని ఆయన అన్నారు.

"ఎన్నికల ద్వారా అధికార పార్టీ సరైన దారికి తీసుకు రావడం సాధ్యం కాలేదు. అందుకు కాంగ్రెసు వాదులున్న సాధన సంపత్తి మాకు లేక పోవడమే కారణం" అన్నారాయన.

ఈ పరిస్థితులలో ప్రజల ఇబ్బందులను, నైరాశ్యాన్ని చూస్తూ తమ పార్టీ మిన్నకుండ జాలదని, ప్రజాభినుతాల సంసిద్ధికి పూనుకొన గలమని శ్రీ జోషి అన్నారు

పరిస్థితులు నేటిమాదిరిగానే కొనసాగే పక్షంలో దేశం చైనా దురాక్రమణ ప్రమాదాన్ని అరికట్టడం దుస్సాధ్యం కాగలదని, కాంగ్రెస్ తన విధి నిర్వహణలో విఫలమైనందువల్ల నే ప్రజల్లో నిరాశ, నిస్సహాయత ప్రబలి పోయినాయని, ప్రజల కోర్కెలను పూర్తిచేయడానికి కాంగ్రెస్ అధికారాన్ని ఉపయోగించలేక పోయిందని, సోషలిస్టు శక్తులు ఆపనిని సాధించవలసి ఉంటుందని శ్రీ జోషి అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో వరదల ప్రమాదం

ఢాకా, జూన్ 11 (పి. టి. ఐ)

తూర్పు పాకిస్తాన్‌లో నాలుగు దినాల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల కొన్ని జిల్లాలలో వరదల ప్రమాదం ఏర్పడినట్టు నేటిదినం యిక్కడికి చేరిన వార్తల వల్ల తెలుస్తూంది.

కొన్ని ప్రాంతాలలో రైలు మార్గాలకు వరదల ప్రమాధం అధికంగా వుంది.

వరదబాధితుల సహాయార్థం భారత దేశం పంపిన రు 20 వేలు విలువగల ఔషధములు చిటగాంగ్ చేరినవి.

గవర్నరు వాలెస్ బైఠాయింపు

(1వ పేజీ తరువాయి)

కాని ఒకవేళ అట్టి కృషి విఫలమైతే, యీ ప్రయత్నం విరమించదలచినట్టు న్యాయశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. కాని అపుడు సైనిక దళాలను పిలిపించవలసి వస్తుందని ఆయన అన్నారు.

నేటి ఉదయం 800 మంది ప్రభుత్వ స్థానిక పోలీసులు, 700 మంది నేషనల్ గార్డ్స్‌మెన్ నేటి ఉదయం విశ్వవిద్యాలయం వద్ద కీలక స్థానాలలో పహారా చేస్తున్నారు. ప్రజలు ఎవ్వరూ అక్కడకు చేరకుండా వుండటానికి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

దక్షిణ ప్రాంతం ప్రశాంతంగావుంది ఈ సందర్భంలో ప్రెసిడెంటు కెన్నెడీ చేసిన విజ్ఞప్తిని పాలించకుండా, గవర్నర్ విశ్వవిద్యాలయం దగ్గరకు స్వయంగా వెళ్ళటానికి సిద్ధమైనారు. ఆయన అక్కడకు వెళ్ళటంవల్ల తప్పక శాంతి సమకూరుతుందని భావిస్తున్నారు.

నిన్నటిదినం ఫెడరల్, రాష్ట్ర అధికారుల మధ్య జరిగిన సమాలోచనలు సుహృద్భావ పూరితంగా సాగినట్టు తెలుస్తూంది.

ప్రెసిడెంటు కెన్నెడీ నిన్నటి మధ్యాహ్నం విజ్ఞాపన చేశారు. హోటల్ నుండి గవర్నర్ రాగానే వందలాది ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ప్రెసిడెంటు కెన్నెడీ తంతి వార్త

న్యాయ చట్టమును అనుసరించటం పట్ల గవర్నర్, ఆనకుబై వున్నందుకు శ్రీ కెన్నెడీ సంతృప్తిని వెల్లడిస్తూ తంతి వార్తను పంపారు.

ఆ తంతి వార్తలో యింకా యిలా వుంది.

పౌర వర్తన న్యాయ ప్రమాణమును ఉల్లంఘించి నీగ్రోవిద్యార్థులప్రవేశమును ప్రతిఘటించటానికి పూను కోవటం మీ విధానం.

ప్రతిఘటన స్వభావాన్ని వ్యక్తంచేసినందువల్ల మీ ప్రభుత్వం ఎదుర్కొనవలసిన పరిస్థితులను గురించి మీరు ఆలోచించాలి. ఈ విషయాలను న్యాయస్థాన నిర్ణయానికి వొదలటం మంచిది. ఎందువల్లనంటే యి విన్యాయ నిర్ణయానికి సంబంధించిన విషయాలు.

గవర్నర్ సమాధానం

వార్తకు గవర్నర్ సమాధానాన్నివంపుతూ యిలా వివరించారు.

నేను యిక్కడ వుండటం వల్ల శాంతి నెల కొంటుందనే భావనకు సందేహం లేదు. ఇక్కడి పరిస్థితులను ఎరిగున్న వారందరి అభిప్రాయం యిదే.

ఈ లోపల డాన్‌విల్లి, వర్జీనియా ప్రభుత్వాధికారులు నిన్నటి దినం ప్రతికూల ప్రదర్శకుల పూరేగింపును అడ్డగొట్టారు. 87 మందిని అరెస్టు చేశారు.

గవర్నర్ వాలెస్ నేటి రాత్రి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ విద్యార్థుల ప్రవేశాన్ని ప్రతిఘటించ దలచినట్టు ఆయన చెప్పారు.

విశ్వవిద్యాలయట్రస్టీబోర్డుసభ్యులు ఆయనను సమర్థిస్తూతీర్మానించారు.

శ్రీ బి. గోపాలరెడ్డి మద్రాస్‌కు రాక

మద్రాస్, జూన్ 11 (పి. టి. ఐ)

కేంద్ర సమాచార శాఖమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి బెంగుళూరు నుండి నేడు ఉదయం రైలులో ఇక్కడికి వచ్చారు. నేడు మధ్యాహ్నం కారులో ఆయన తిరువతికి బయలుదేరి వెళ్ళారు.

టిబెట్‌లో చైనా సేనల కేంద్రీకరణ నిజం కాదట

నెహ్రూను విమర్శిస్తూ పీపుల్స్ డెయిలీ వ్యాఖ్య

పారిస్, జూన్ 11 (ఎ ఎఫ్ పి)

టిబెట్‌లో ఐదు లక్షలమంది చైనీస్ సైనికులు ఉన్నారని, చైనాకు ఉన్న రాకెట్ బలంలో 50 శాతం కూడా అక్కడే ఉన్నదని పార్లమెంటులో నెహ్రూ చేశారన్న ప్రకటన హాస్యాస్పదమైనదని పీకింగ్ పీపుల్స్ డెయిలీ నిన్న ఖండించినట్టు నవ చైనా వార్తా సంస్థ వార్తమబట్టి తెలుస్తున్నది

శ్రీ నెహ్రూ, ఆయన "కాకారాయుళ్లు" తమధ్యచైనా వ్యతిరేక వదంతులను ప్రచారం చేయడంలో తీవ్రమైన వ్యక్తిగత ఆసక్తిని చూపుతున్నారని ఆ పత్రిక వ్యాఖ్యాత విమర్శించారు.

అమెరికా నుండి సైనిక రాడార్ పరికరాలు రాకెట్లు అమర్చిన ఆధునిక నాట్ యుద్ధ విమానాలు సంపాదించుకోడానికి ఈ కల్పనలన్నీ ఉద్దేశించబడినవని ఆ వ్యాఖ్యాత పేర్కొన్నారు.

'ఆయన ఇంకా ఇలా వ్రాశారు: ఉత్తర లావోస్‌లో చైనా దళాలగురించిన గోల వాషింగ్‌టన్‌కు ఆగ్నేయాసియాలో పారిప్రయోజనాలనుఇండియా విదేయతతో కాపాడగలదని నచ్చజెప్పడానికి ఉద్దేశించినది ఇకనేపాల్ తదితర చోట్లలోకి చైనా సేనలు చొచ్చుకొని వచ్చాయన్న వదంతి ఆసియా దేశాలతో చైనా సంబంధాలను చెడగొట్టడానికి ఉద్దేశించినది."

"యుద్ధ సమయంలో పెద్దముత్తంలో పట్టుబడిన ఆయుధాలు, మందుగుండు సామగ్రినిఅప్పగించడం పట్టుబడిన సైనిక సిబ్బందినందరినీ విడుదల చేయడంవంటి ముఖ్య రాజీ చర్యలను చైనా గైకొన్నప్పటికి శ్రీ నెహ్రూ సంప్రదింపులు ప్రారంభించటానికి మొండిగా వ్యతిరేకిస్తూ చైనాకు వ్యతిరేకంగా ఉన్మత్త యుద్ధ నన్నాహాలు కొనసాగిస్తున్నందుకు" ఆ వ్యాఖ్యాత విచారాన్ని ప్రకటించారు.

రాష్ట్రంలో వైన్, బీర్ ఉత్పత్తికి అవకాశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 11

బీర్ ఉత్పత్తికి రాష్ట్రంలోఫ్యాక్టరీలు నెలకొల్పడానికి పెక్కు ప్రైవేటుసంస్థలు తమ సంసిద్ధత ప్రభుత్వానికి తెలియజేసినవి. రాష్ట్రంలో వైన్ ఉత్పత్తిని చేపట్టగలమని బెంగుళూర్‌కు చెందిన ఒకసంస్థ ప్రభుత్వానికి తెలిపింది.

వైన్ తయారుచేయడానికి పనికివచ్చే రకం ద్రాక్ష మైసూరు రాష్ట్రానికి అనుకొని ఉన్న చిత్తూరు జిల్లాలో 15 వేల ఎకరాల మేరకు పండుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. దీనినుండి వైన్ ఉత్పత్తి చేయగలమని బెంగుళూర్‌కు చెందిన ప్రైవేటు సంస్థ తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు.

హైదరాబాదు, కామారెడ్డిలలోని ప్రభుత్వ డిస్టిలరు పునర్నిర్మాణానికి ప్రధానాన్ని రూపొందించ వలసిందిగా జనరల్ మేనేజర్లనుకూడా కోరినట్టు ఆయన తెలిపారు ఈ ఫ్యాక్టరీలలో ప్రస్తుతం విస్కీ, బ్రాండీ, రమ్ ఉత్పత్తి అవుతున్నాయి. వాటితో బ్రాన్దిని పెంపొందించి ఇతోధికంగా విక్రయానికి వీలుకల్పించాలని ప్రభుత్వం సంకల్పించింది.

నారాయణగుడలో మేలిరకపు విస్కీ ఉత్పత్తికై స్కాట్లండ్ నిపుణుని రావించవలసిందని ఒక విలేఖరి సూచించగా మంత్రి తాను ఏకీభవిస్తున్నట్టు పేర్కొన్నారు.

కెన్యాకు త్వరలో సంపూర్ణ స్వాతంత్ర్యం

నేషనల్ అసెంబ్లీని ప్రారంభిస్తూ గవర్నర్ మాల్కమ్‌మాక్డోనాల్డ్ ప్రకటన

నైరోబి, జూన్ 11 (రాయిటర్)

వీలయినంత త్వరలో కెన్యాసంపూర్ణ స్వాతంత్ర్య సాధనకు ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని గవర్నర్ మాల్కమ్ మాక్డోనాల్డ్ నేడు కెన్యా నేషనల్ అసెంబ్లీ ప్రారంభోపన్యాసంలో చెప్పారు.

అయితే, స్వాతంత్ర్య ప్రధానానికి శ్రీ జోమో కెన్యాటా నాయకత్వాన 11 రోజుల క్రితం ప్రకటించిన—స్వయం పరిపాలన రూపంలో సాగుతున్న శాంతియుత విప్లవం గురించి గవర్నర్ ప్రస్తావించారు.

ఆచరణలో సాధ్యమైనంత త్వరలో సంపూర్ణ స్వాతంత్ర్య సాధనకుతామంతా ఇప్పుడు సహకరిస్తున్నామని అన్నారు శ్రీ మాక్డోనాల్డ్.

డీన్ రస్క్ సమర్థన

(1వ పేజీ తరువాయి)

అమెరికా చేసిన ఆయుధసహాయాన్ని ఆయన సమర్థించారు. సరిహద్దు సంపూర్ణ తీవ్ర స్వరూపాన్ని ఇండియా ఇప్పుడు గుర్తించి చైనా సవాలును ఎదుర్కోవడానికి తీవ్రకృషి సాగిస్తున్నదని శ్రీ రస్క్ పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యదేశమైన ఇండియాను బలపరచడానికి పశ్చిమ రాజ్యాలు ఇతోధికంగా ఆర్థిక సైనిక సహాయం అందచేయవలసిన అగత్యం కలదని శ్రీ రస్క్ చెప్పారు.

రాత్రిపూట ఎవరెస్టు శిఖరాన్ని ఆరోహించడం అసాధ్యం కాదు

ఖాట్మండూ, జూన్ 11 (పి.టి.ఐ.)

"కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో" రాత్రిపూట ఎవరెస్టు శిఖరాన్ని ఆరోహించడం అసాధ్యంకాదని అమెరికా ఎవరెస్టువిశేష హార్న్‌బీస్ నిన్న ఇక్కడ అన్నారు.

27 వేల అడుగుల ఎత్తు నుండి మాత్రమే అటువంటిది సాధ్యమని అమెరికా ఎవరెస్ట్ శిఖరారోహణ బృంద నాయకుడు డైరాన్‌ఫర్త్ అన్నారు.

ఎవరెస్ట్ శిఖరాన్ని రాత్రిపూట అధిరోహించామని చైనీయులు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అమెరికా బృంద విశేషలు పైవిధంగా అన్నారు.

పశ్చిమ దిశనుండి దక్షిణ దిశనుండి, ఎవరెస్ట్ శిఖరాన్ని హార్నిబీస్ అధిరోహించారు. ఆహారం ప్రాణవాయువు, గుడారం ఏమీ లేకుండా 28 వేల అడుగుల ఎత్తున హిమాలయాలలో ఆయన ఒకరాత్రి గడిపారు.

ఆ రాత్రిపూట కళ్ళకు సరిగా ఏమీ కనిపించి కన్పించలేదనీ అయితే వేలాగో లోతైనమంచును మాత్రం చూడగలిగానని ఆయన అన్నారు.

ట్రక్కు బోల్తాపడి 11 మంది స్కౌట్ బాలుర దుర్మరణం

ఎస్కులాంటి, ఉటా, జూన్, 11

స్కౌట్ బాయ్‌లను తీసుకువెళ్ళుతున్న ఒక ఎద్దుల ట్రక్కు నిన్నరాత్రి ఒక రచ్చారోడ్డుపై బోల్తాకొట్టిన ఫలితంగా 11మంది మరణించినట్టు, 35 మంది గాయపడ్డట్టు, పోలీసు వర్తమానం ప్రకారం తెలుస్తున్నది.

ఖాళీచేసినప్రాంతంలో 26 చైనీస్ కేంద్రాలు

ఖాట్మండు జూన్ 10 (పిటిఐ)

చైనాఇండియా సరిహద్దులో వివాదగ్రస్త ప్రాంత రేఖకుమీద తమ వైపు 20 కిలో మీటర దూరంలోపల చైనా 26 సివిల్ కేంద్రాలను నెలకొల్పిందని చైనా ప్రధాని చౌఎన్‌లై చెప్పారని స్థానిక ఇంగ్లీషు దినపత్రిక "మదర్ లాండ్" ప్రకటించింది

ఈ పత్రిక సంపాదకుడు మరొక ఖాట్మండు పత్రిక సంపాదకుడు నేపాల్ ప్రభుత్వ ప్రచార శాఖ డైరెక్టర్ చైనాలో పర్యటించి నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు

సివిల్ కేంద్రాల స్థాపన గురించి భారత ప్రభుత్వానికి కొలంబో పరిశీలక రాజ్యాలకు తెలియపరచినట్టు నేపాల్ పత్రికా సంపాదకుల ప్రతినిధి బృందంలో చౌఎన్‌లై చెప్పారని తెలుస్తున్నది.

చైనాఇండియా సరిహద్దు వివాదం పరిష్కారానికి కాండుంగ్ ఎదురేశం నుంచి మరొక పదహారేశం ఖరగాలని చౌఎన్‌లై కోరించడం లేదని ఈ పత్రిక పేర్కొనింది

"ఇండియా మరొకాలు కల్పించిన ఫలితంగా కొలంబోరాజ్యాల ప్రతిపాదన విఫలమైందని" మరొక కాండుంగ్ విస్తీర్ణం కృషి కూడా ఇదే పద్ధతిగా విఫలం కావచ్చునని తాను అనుమానపడుతున్నట్టు చౌఎన్‌లై చెప్పారని ఈ పత్రిక పేర్కొనింది.

ఇండియా చైనా సైనికచర్య గురించి తాను ముందుగా కొలంబోరాజ్యాల ప్రతినిధులు గలుగని అది విఫలమయితే చైనా ఆత్మరక్షణకు పర్యవసానగలదని చౌఎన్‌లై చెప్పారట

చైనాఇండియా మధ్య సైనికదళాలు వివాదపునరుద్ధరణకు చేరకుండా "కాపాడి"గా వ్యవహరించాలని చౌఎన్‌లై సూచించినట్టు ఈ పత్రిక పేర్కొనింది

నేడే రాష్ట్రపతి లండన్ చేరిక

(1వ పేజీ తరువాయి)

వ్యాలయం ఏర్పాటు చేసాయి.

బ్రిటన్ సందర్శించిన విదేశ రాజ్యాధినేతలలో సుదీర్ఘ పర్యటన జరుపుతున్నట్టు అధికారికంగా అభివర్ణించిన డాక్టర్ రాధాకృష్ణన్ పర్యటనను అత్యంత విజయవంతంచేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం సకల చర్యలు గైకొంటున్నది.

రాష్ట్రపతికి ఎలిజబెత్ రాణి స్వాగతం చెప్పే విక్టోరియా స్టేషన్‌నుండి బకింగ్‌హామ్ ప్యాలెస్‌వరకు దారిపొడువునా భారత త్రివర్ణ పతాకం, యూనియన్ జాక్‌లతో అలంకరించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ అమెరికా నుండి పాన్ ఇండియా విమానాశ్రయం చేరుతారు అయితే బ్రిటిష్ ప్రభుత్వం సాంప్రదాయ సిద్ధమైన పద్ధతిలో స్వాగతం చెప్పడానికి వీలుగా ఆయన మరొక విమానంగా ట్విక్ విమానాశ్రయంలో దిగుతారు. అయ